రైతులు పండించిన ధాన్యం

# చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

- 1,23,375 మెట్రిక్ టన్నుల ధాన్యం ఇప్పటి వరకు కొనుగోలు
- రూ.283 కోట్ల 75 లక్షలు రూపాయలు రైతుల ఖాతాల్లో వేగంగా చెల్లింపు
- 232 కేంద్రాల్లో కొనుగోలు, జిల్లాలో ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు పంపించేలా అధికారుల పర్యవేక్షణ
- జిల్లాలో గత రబీ సీజన్ కంటే ఎక్కువగా ధాన్యం కొనుగోళ్ళు.. గతం కంటే వేగంగా రైతులకు చెల్లింపులు
- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే31 ప్రభాతవార్త:** జిల్లాలో రైతులు పండించిన వరి ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని ఈ విషయంలో అన్నదాతలు ఏమాత్రం ఆందోళన చెందవద్దని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. శనివారం కలెక్టర్ మాట్లాడుతూ... ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగానే టార్పాలిన్లు, ధాన్యం తూకం వేయడంతో పాటు వెంటనే రైసుమిల్లులకు పంపించేందుకు జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులకు ముందస్తుగానే అవసరమైన సూచనలు చేశామని పేర్కొన్నారు. అలాగే జిల్లాలో రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు మొత్తం కొనుగోలు చేయడంతో పాటు వారికి త్వరితగతిన ధాన్యం డబ్బులు అకౌంట్లలో వచ్చేలా చర్యలు చేపట్టామని కలెక్టర్ బాదావత్ సంతోష్ స్పష్టం చేశారు. దీనికి సంబంధించి పూర్తి ఏర్పాట్లు చేయడం జరిగిందని... ఈ విషయంలో ప్రతిరోజు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అలాగే ఐకేపీ ద్వారా 70, పీఏసీఎస్ (ప్యాక్స్) ద్వారా 160, మెప్మా ద్వారా 2 మొత్తం కలిపి 232 కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు రైతుల నుంచి కొనుగోళ్ళు చేసిన ధాన్యాన్ని వెంటనే జిల్లాలోని 12 బాయిల్డ్, 29 రా రైస్ మిల్లులు మొత్తం 41 రైసుమిల్లులకు పంపించడం జరిగిందని కలెక్టర్ వివరించారు. ఇప్పటి వరకు 1,23,375 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని 21,329 మంది రైతుల నుండి కొనుగోలు చేసినట్లు...అందులో 63,427 మెట్రిక్ టన్నుల దొడ్డు రకం ఉండగా... 59,948 మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. అందుకు సంబంధించి రూ.283 కోట్ల.75 లక్షలు, విలువైన ధాన్యాన్ని రైతుల నుంచి కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. అలాగే గత 2023- 2024 రబీ సీజన్లో 52,961 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయగా.. అప్పటితో పోలిస్తే ప్రస్తుత రబీ సీజన్లో ఇప్పటి వరకు 1,23,375 మెట్రిక్ టన్నుల అధికంగా వరి ధాన్యం కొనుగోలు చేసినట్లు కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. ప్రస్తుత 2024 -2025 రబీ సీజన్ ముగిసే సమయానికి అదనంగామరో మూడు రెట్లు ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని... ఈ విషయంలో అన్నదాతలు ఏమాత్రం ఆందోళన చెందకూడదని వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి చివరి గింజ వరకు ధాన్యం కొనుగోళ్ళు చేస్తామని కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు.

## వర్షాలకు ముందే ధాన్యం తరలింపు పూర్తి చేయండి : జిల్లా కలెక్టర్



వరి ధాన్యాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ బాదావత్‌సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 31 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గం పెద్దకొత్తపల్లి మండలంలోని కల్వకోల్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకెపి వరి కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ పి.అమరేందర్‌తో కలిసి రైతుల నుండి సేకరిస్తున్న వరి కొనుగోలు ప్రక్రియను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పరిశీలించారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన రైతులతో కలెక్టర్ మాట్లాడి ఏవైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన టార్పాలిన్‌లు అందుబాటులో ఉన్నాయని, వర్షానికి వడ్లు తడిచిపోకుండా కప్పి ఉంచాలని తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ లారీల కొరత లేదని, తేమ శాతం 17 వరకు ఉన్నా వెంటనే తూకం వేసి లారీల్లో ఎక్కించాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. హమాలీల కొరత లేకుండా చూసుకోవాలని ధాన్యం తరలింపు వేగంగా జరగాలని సూచించారు. కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం నుండి తరలించేందుకు ఒకేరోజు అవసరమైనన్ని లారీలు అందుబాటులో ఉంచి తరలించాలని, అవసరమైతే ఇంకొన్ని లారీలు సమకూర్చుతామని రైతులకు భరోసా కల్పించారు. నైరుతి రుతుపవనాలు రాష్ట్రానికి ముందుగా రావడం వల్ల రైతులు కొంత ఇబ్బందులకు గురవుతున్నారని, ఈ వాతావరణ మార్పు కు అనుగుణంగా రైతులు సైతం పంట కోతలు త్వరగా ప్రారంభించి కొనుగోలు కేంద్రాల్లో తూకం చేసే వరకు వడ్లు తడిచిపోకుండా టార్పాలిన్‌లు కప్పి ఉంచాలని రైతులను సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా పౌరసరఫరాల అధికారి నరసింహారావు, డిఎం సివిల్ సప్లై రాజేందర్, కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్, పెద్దకొత్తపల్లి తహసిల్దార్ శ్రీనివాస్, వ్యవసాయ తదితర శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల/నారాయణపేట

## అహల్యభాయి స్ఫూర్తిదాయకం

- మహనీయుల చరిత్రను మనమంతా తెలుసుకోవాలి
- లోకమాత అహల్యభాయి 300వ జయంతి ఉత్సవాల్లో ఎంపీ డీకే అరుణ




అహల్యభాయి జయంతి వేడుకల్లో మాట్లాడుతున్న ఎంపీ డీకే అరుణ

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే31 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ బిజెపి జిల్లా కార్యాలయంలో మారాతా మహారాణి అహల్యభాయి 300వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఎంపీ డీకే అరుణ ముఖ్య అతిథిగా పాల్గొని అహల్యభాయి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ మహిళగా హైందవ సంస్కృతిని కాపాడుతూ, రాజ్య సంరక్షణలో ఆమె చేసిన కృషిని వివరించారు. హైందవ సంస్కృతిని కాపాడిన వీర వనిత అహల్య భాయ్ అని కొనియాడారు.దేశ స్వాతంత్ర సంగ్రామ చరిత్రలోని ధీర వనితలలో ఒకరని, ఇంతటి వీర వనిత చరిత్రను అందరు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 8 ఏళ్ల వయసు నుంచే రాజ్య ఆర్థిక వ్యవహారాలు చూసి మెప్పు పొందిన జ్ఞాని అని, తన భర్త, కొడుకు, ఇతర కుటుంబం మొత్తం కోల్పోయినా..నిరాశ నిస్పృహలకు లోనవకుడా మొక్కవోని దీక్షతో ముందడుగు వేసిన వీర వనిత అహల్యాభాయి అన్నారు.ఆమె దేశానికి ఎన్నో సేవలు అందించండి దేశంలో ఎన్నో పురాతన ఆలయాలు నిర్మింపజేసిందనీ, 100కుపైగా కొత్తగా శివాలయాలను అభివృద్ధి చేసిందనీ, దక్షిణాన ఉన్న శైవ క్షేత్రాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేసిన చరిత్ర అన్నారు. ఇలాంటి మహనీయుల చరిత్రను భావి తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుపద్మజారెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, జడ్చర్ల నియోజకవర్గ నాయకురాలు బాలా త్రిపుర సుందరి, మహిళా మోర్చాజిల్లా అధ్యక్షురాలు సాహితీ రెడ్డి, నాయకులు మెట్టుకాడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



అహల్యభాయి జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎంపీ

## షీటీమ్స్‌తో భద్రత, భరోసా



- మే నెలలో 13 ఫిర్యాదులు
- 50 హాట్‌స్పాట్లు గుర్తింపు
- విద్యాసంస్థల వద్ద, రద్దీ ప్రదేశాల్లో షీటీమ్స్‌తో నిరంతరం నిఘా
- మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి ధరావత్ వెల్లడి



మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి ధరావత్

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 31 ప్రభాతవార్త:** మహిళలు, బాలికలు, విద్యార్థినిలు వేధింపులకు గురైనట్లు అయితే వెంటనే జిల్లా షీ టీమ్ నెంబర్ 8712659365 లేదా డయల్ 100 కు పిర్యాదు చేసినచో వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ జానకి అన్నారు. మే నెలలో జిల్లాలో షీ టీమ్ సిబ్బంది మహిళలను, విద్యార్థినులను వేధిస్తున్న పోకిరీలను అదుపులోకి తీసుకొని వారి తల్లిదండ్రులు సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. మే నెలలో వచ్చిన 13 ఫిర్యాదులు అన్నయ్యని, వాటిలో రెండు కేసుల్లో కౌన్సిలింగ్, 6 రెడ్ హ్యాండెడ్, 5 ఎఫ్ఐఆర్ కేసులు నమోదు చేసినట్టు తెలిపారు. అదేవిధంగా జిల్లావ్యాప్తంగా 14 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి,50 హాట్స్పాట్లు గుర్తించినట్లు తెలిపారు. జిల్లాలో ఉన్న షీ టీమ్స్ బృందాలు ప్రభుత్వ కళాశాలలో ప్రభుత్వ పాఠశాలల్లో, తెలంగాణ మోడల్ స్కూళ్లలో, రెసిడెన్షియల్ స్కూల్‌లలో కేజీబీవీ స్కూళ్లలో విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్‌లపై నిత్యం అవగాహన కల్పిస్తున్నారని అన్నారు. మహిళలు,బాలికల రక్షణ గురించి తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకంగా షీ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. మహిళలు, బాలబాలికలు, విద్యార్థిని విద్యార్థులకు రక్షణగా నిలుస్తూ సేవలు అందించడం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రంలో షీ టీమ్స్ ప్రత్యేక గుర్తింపుపొందిందని తెలిపారు.మహిళలు బాలికలు విద్యార్థినిలు షీటీమ్స్ సేవలు వినియోగించుకోవాలని ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు. ఎలాంటి వేధింపులకైన గురయ్యే మహిళలు షీటీమ్‌కు ఫిర్యాదు చేయదలచుకునే మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, మహిళలవివరాలు గోప్యంగా ఉంచబడతాయని అంతేకాకుండా మహిళలు అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100కు కాల్‌చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100,జిల్లా షీ టీమ్ నెంబర్ 8712659365 కు ఫిర్యాదు చేసినచో వారి మీద చట్టపరమైన చర్యాలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు. షీ టీమ్స్ సిబ్బందిప్రతిరోజు పాఠశాలను, కళాశాలను సందర్శించి విద్యార్థినీ,విద్యార్థులకు బాలి కలకు షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, మానవ అక్రమ రవాణా, ఫోక్సో చట్టాల గురించి, బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఈవిటిజింగ్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, టి.సేఫ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ క్రైమ్స్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజ రుగ్మతల గురించి సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల గురించి అవగాహన కల్పిస్తామన్నారు.

## రైతుల నుండి డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవు

- వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ జి. వెంకటేశ్వర్లు

**వనపర్తి క్రైమ్, మే 31 ప్రభాతవార్త :** వరి కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుండి లారీ డ్రైవర్లు లేదా యజమానులు ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ జి. వెంకటేశ్వర్లు తీవ్రంగా హెచ్చరించారు. శనివారం గొల్లపల్లి వరి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన సందర్భంగా ఆయనఈ వ్యాఖ్యలు చేశారు. అదనపు కలెక్టర్ తల్పనూర్, సకలపల్లి, రేపల్లి, గోపాల్‌పేట్, చిర్కపల్లిలోని వరి కొనుగోలు కేంద్రాలను కూడా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, త్వరలోనే వరిని కొనుగోలు కేంద్రాల నుండి ఎగుమతి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. "ప్రతి గింజనూ సేకరిస్తాం," అని ఆయన స్పష్టం చేశారు. త్వరలో ధాన్యం తరలించే ప్రక్రియను వేగవంతం చేస్తామని, ఎక్కువ సంఖ్యలో లారీలను అందుబాటులోకి తీసుకువచ్చిధాన్యం త్వరగాతరలిపోయేలా చూస్తున్నామని తెలిపారు. ధాన్యంపై తప్పకుండా టార్పాలిన్‌లు కప్పి వర్షం నుండి కాపాడుకోవాలని ఆయన రైతులకు సూచించారు. రైతులు ఎవరికీ ఎటువంటి అదనపు డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని ఆయన పునరుద్ఘాటించారు. రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి, ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరతో విక్రయించుకోవాలని సూచించారు. రైతుల ప్రయోజనాలను కాపాడటానికి జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని తెలిపారు.

# అద్భుతాలు సృష్టించారు

- కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా అత్యుత్తమ ఫలితాలు
- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి
- పదవ తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఘనంగా సన్మానం




విద్యార్థులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే31 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అద్భుతాలు సృష్టించారు అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఐడిఓసి సమావేశ మందిరంలో పదవ తరగతి పాసైన విద్యార్థులకు ఎమ్మెల్యే సౌజన్యంతో నిర్వహించిన కెరీర్ గైడెన్స్ కార్యక్రమానికి భారీగా విద్యార్థులు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతిలో మీరు సాధించిన ఫలితాలు కార్పోరేట్ విద్యా సంస్థలలో చదువుతున్న విద్యార్థులతో సమానంగా వచ్చాయని ఆయన చెప్పారు. తాను ఎమ్మెల్యేగా విజయం సాధించిన వెంటనే నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి అక్కడ డిజిటల్ బోర్డులు ఏర్పాటు చేయడం, డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్‌ను పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా అందించడంతో 45% ఉన్న ఫలితాలు ఒకేసారి 20% నుంచి 30% పెరిగాయని ఆయన తెలిపారు. ఈసారి మరింత శ్రద్ధ వహించి ఎఎంఓ, సిఎంఓ, ఎంఇఓ, డిఇఓలను కోఆర్డినేషన్ చేయడంతో గతంలో కంటే మెరుగ్గా ఉత్తీర్ణత శాతం పెరిగింది అని ఆయన చెప్పారు. ఇంకా కొన్ని పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం తక్కువగా ఉందని, అలాంటి పాఠశాలలో ఉత్తీర్ణత శాతం పెరిగేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.విద్యార్థులు తప్పకుండా దినపత్రికలు చదివే అలవాటు చేసుకోవాలని, పత్రికలు చదివితే ఎన్నో పోటీ పరీక్షలకు ఉపయోగపడుతుందని ఆయన చెప్పారు.తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ కళాశాలల్లో చేర్పిస్తే అత్యున్నతమైన విద్యను అందించేందుకు ప్రభుత్వ కళాశాలల్లో నిష్ణాతులైన అధ్యాపకులు అందుబాటులో ఉన్నారని ఆయన చెప్పారు. గత విద్యా సంవత్సరం మహబూబ్‌నగర్ ఫస్ట్ నవరత్నాలు ఆధ్వర్యంలో ఇచ్చిన ఎప్‌సెట్ నీట్ కోచింగ్ పొందిన విద్యార్థులకు ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీలలో 114 మందికి రాష్ట్ర స్థాయి ర్యాంకులు వచ్చాయని, వచ్చే విద్యా సంవత్సరం రెండింతలు ర్యాంకు మన మహబూబ్‌నగర్ బిడ్డలు సాధిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మన మహబూబ్‌నగర్ బిడ్డలకు కాస్త ప్రోత్సాహం ఇస్తే చాలు వారు అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారని ఆయన చెప్పారు. రానున్న రెండు సంవత్సరాలు చదువుపైన శ్రద్ధ వహించి ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వ కళాశాలల్లో ఎలాంటి వసతులు కావాలన్నా తప్పక కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం 500 మార్కులు పైన వచ్చిన విద్యార్థులను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, డిఇఓ ప్రవీణ్ కుమార్, డిఐఇఓ కౌసర్ జహాన్, బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భగవంతచారి, సిఎంఓ బాలు యాదవ్, ఎఎంఓ డి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ఆర్థిక వ్యవహారాల పట్ల అవగాహన పెంచుకోవాలి

- మహిళ సాధికారత కేంద్రం స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్షియల్ లిటరసీ సుమ
- ఆర్థిక అక్షరాస్యత, బాల్య వివాహలపై ఉపాధి హామీ కార్మికులకు అవగాహన



ఉపాధి హామీ కార్మికులకు అవగాహన కల్పిస్తున్న సుమ

**వనపర్తి ప్రతినిధి, మే31 ప్రభాతవార్త:** ప్రజలు ఆర్థిక వ్యవహారాలపట్ల అవగాహన పెంచుకోవాలని కుటుంబ పోషణ, వ్యాపారాలు, ఇతర ఖర్చులపై క్రమశిక్షణ పాటిస్తూ పొదుపుకోసం కృషి చేయాలని మహిళా సాధికార శాఖ కేంద్రం ఫైనాన్షియల్ లిట్రసి సుమ సూచించారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి సూచనల మేరకు మహిళా సాధికారిత కేంద్రం అధ్వర్యంలో శనివారం పెద్ద మందడి మండలంలోని దొడగుంటపల్లి గ్రామంలో ఉపాధి హామీ కార్మికులకు ఆర్థిక అక్షరాస్యత, బాల్య వివాహలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అందించే అన్ని రకాల పథకాలు, రుణాలు, బీమా సదుపాయాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వాలు తక్కువ వడ్డీకే రుణాలను అందిస్తాయని, రైతులు, మహిళలు బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని వారికి వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సుకన్య సమృద్ధి యోజన, జన సురక్ష, పీఎం విశ్వకర్మ, ముద్ర, పీఎంఈజీపీ, పీఎం జీవన్ జ్యోతి, అటల్ పెన్షన్ యోజన, పీఎం ఎఫ్ఎంఈ, ఇతర వ్యవసాయ రుణాలపై రైతులకు ఇస్తున్న ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అదే విధంగా సైబర్ క్రైమ్, బాలల చట్టాలు, చైల్డ్ లేబర్, బాల్య వివాహాల నిర్మూలనపై ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఆర్థిక అక్షరాస్యతను ప్రజల్లో పెంపొందించడానికి ఆర్థిక మోసాలను అరికట్టడానికి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు వివరించారు. బాలల హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించి బాల్య వివాహ రహిత సమాజానికి కృషి చేస్తామని ఉపాధి హామీ కార్మికులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ చంద్ర శేఖర్‌గౌడ్, శాంతన్న, ఉపాధి హామీ కార్మికులు, రైతులు, మహిళలు పాల్గొన్నారు.



ఉపాధి కూలీలతో ప్రతిజ్ఞ చేయుస్తున్న దృశ్యం

## పాఠశాలల పునః ప్రారంభం నాటికి అన్ని ఏర్పాట్లు చేయాలి

- నారాయణ పేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణ పేట, మే31 ప్రభాతవార్త:** పాఠశాలలు పున: ప్రారంభం నాటికి అన్ని వసతి సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. శనివారం తన ఛాంబర్‌లో విద్యాశాఖ అధికారులతో వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించిన అంశాలపై సమీక్షించారు. విద్యా సంవత్సరం ప్రారంభం వరకు విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలు అందుబాటులో ఉంచాలని ఆమె ఆదేశించారు. అలాగే బడిబాట, ఇతర విద్య కార్యక్రమాలపై ఆమె విద్యాశాఖ అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. సమావేశంలో డీఈవో గోవిందరాజులు, జిసిడిఓ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

## శ్రీకురుమూర్తి స్వామి హుండీ లెక్కింపు



స్వామి వారి హుండీ లెక్కిస్తున్న దృశ్యం

**చిన్నచింతకుంట, మే31 ప్రభాతవార్త :** కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వెంకటేశ్వరుడి ప్రతిరూపంగా కొలువబడుతున్న శ్రీ కురుమూర్తి స్వామి హుండీ లెక్కింపు శనివారం నిర్వహించారు. శ్రీ కురుమూర్తి స్వామి కొండకు తరలివచ్చే భక్తజనం స్వామి వారిని దర్శించుకున్న అనంతరం కానుకల రూపేనా హుండీలో వేసిన నగదును దేవస్థాన చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డి, ఆలయ ఈవో మదనేశ్వర్ రెడ్డి, దేవాదాయ శాఖ పరిశీలకులు శ్రీనివాసులు సమక్షంలో హుండీ లెక్కించగా రూ.9 లక్షల 11 వేల 816ల ఆదాయం రావడం జరిగిందని వారు తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో దేవస్థానం పాలక మండల సభ్యులు గోపాల్, రాఘవేంద్ర, గౌని రాము, భారతమ్మ, బాదం వెంకటేశ్వర్లు, కురుమూర్తి వెంకటేశ్వర రెడ్డి, ఆలయ అర్చకులు వెంకటయ్య, సత్యనారాయణ, అనంత విజయ్, దేవస్థాన సిబ్బంది, స్వచ్ఛంద సేవకులు, భక్తులు పాల్గొన్నారు.

## శాసన శాఖ చర్యల కమిటీలో మాజీ జడ్పిటిసికి చోటు

**ఉప్పునుంతల, మే 31 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పార్టీ శాసనశాఖ చర్యల కమిటీ సభ్యుడిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జడ్పిటిసి మారం నిరంజన్‌రెడ్డికి చోటు దక్కింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాపై ఎంతో నమ్మకంతో కట్టబెట్టిన బాధ్యతలను వమ్ము చేయకుండా పనిచేస్తానని ఆయన అన్నారు. చోటు దక్కడానికి కారణమైన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లురవి, అచ్చంపేట ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## సూగూర్ దర్గాలో ఎమ్మెల్యే ప్రత్యేక ప్రార్థనలు



సుగురు దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

**పెబ్బేరు, మే31 ప్రభాతవార్త:** పెబ్బేరు మండలం సుగూరు గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహించే హజ్రత్ సయ్యద్ ఫహిరుల్లా షాఖాద్రి ఉర్సు ఉత్సవంలో శుక్రవారం రాత్రి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ ఉర్సు ఉత్సవాలలో ఉమ్మడి పాలమూరు జిల్లాతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి సైతం ఎందరో భక్తులు వచ్చి మొక్కులు తీర్చుకుంటారని నిర్వాహకులు పేర్కొన్నారు. మూడు రోజులుగా జరిగే ఈ ఉత్సవంతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంటుందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో దర్గా నిర్వాహకులు ముస్లిం మత పెద్దలు పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా మోడీ ప్రభుత్వం



ఉప్పునుంతలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పూలాభిషేకం చేస్తున్న బిజెపి నాయకులు

**ఉప్పునుంతల, మే 31 ప్రభాతవార్త:** ప్రధానమంత్రి జన్ మాన్ యోజన పథకం ద్వారా చెంచులకు శాశ్వత గృహాలు నిర్మించడం, అలాగే రైతులకు అండగా మోడీ ప్రభుత్వం ఉంటుందని బిజెపి మండల ప్రభారీ మండికారి బాలాజీ అన్నారు. శనివారం మండల కేంద్రమైన ఉప్పునుంతలలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు తొళ్ళ మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పూలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల ప్రభారీ మండికారి బాలాజీ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రైతులకు మద్దతు ధర పెంచుతూ రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తూ ఖరీఫ్, యాసంగి పంటలకు మద్దతు ధర పెంచుతూ ఈ పంటకు రెండు లక్షల 70 వేల కోట్ల రూపాయలు కేటాయిస్తూ, పంట రుణాలపై రాయితీప్రకటించిన సందర్భంగా రైతులకు ఎంతో మేలు జరిగిందన్నారు. తెలంగాణలో అత్యధికంగా సాగు చేస్తున్న పత్తి పంటకు క్వింటాలుకు రూ.589లు పెంచడంతో తెలంగాణ ప్రాంతంలో ఉన్న చిన్న సన్నకారులకు ఎంతో మేలు జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి ఇస్లావత్ శ్రీను నాయక్, సైదులు, శివ శంకర్, అంజి, రాజు, పటమర్ల రమేష్, కొండల్ గౌడ్, రాజు, సహదేవ్, శ్రీకాంత్, శివ, ఖాసీం, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు, బీడీ, సిగరెట్, గుట్కా వాడవద్దని గద్వాలలో భారీ ర్యాలీ

**గద్వాల, మే 31,ప్రభాతవార్త:** పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గద్వాల రైల్వే స్టేషన్, మున్సిపాలిటీలో బ్రహ్మకుమారీస్ వారి ఆధ్వర్యంలో రాజయోగ ఎడ్యుకేషన్ రీసెర్చ్ ఫౌండేషన్ మెడికల్ వింగ్ విభాగం తరుపున పొగాకు వ్యతిరేక దినోత్సవం కార్యక్రమాన్నిశనివారం నిర్వ హించారు. గద్వాల ఇంచార్జి బి కే మంజుల అక్కయ్య మాట్లాడుతూ పొగ త్రాగడం వలన రోజుకు సగటున 3500మంది మరణించడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా ఈ బీడీ, సిగరెట్ గుట్కా నుంచి ముక్తి పొందాలని అని సంకల్పం చేస్తారో వారికీ చిట్కా మన ఇంటిలో వాడుకునే వాము, యాలకులు సమానంగా పొడి చేసుకొని కొని నీటిలో కొంచం పొడి కలిపి బీడీ, సిగరెట్, గుట్కా తాగాలి అనిపించినపుడల్లా కొంచెం కొంచెం త్రాగాలి అని సూచించారు.రైల్వే ఆర్.పి.ఫ్ఎఎస్సై మహ్మద్ అసదుల్ల మాట్లాడుతూ నిన్నటిది, రేపటిది గురించి కాకుండా యువత ప్రస్తుతం దృష్టి పెడితే బాగుపడుతారుఅనిసూచించారు.గద్వాల మున్సిపల్ కమీషనర్ దశరథ్ మాట్లాడుతూ ప్రతివక్కరు నేను మారాలి అన్న దృఢ ప్రతిజ్ఞ చేస్తే మనం,మన పరివారం, మన రాష్ట్రము దేశం ప్రపంచం మారుతుంది అని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మ కుమారీస్,రైల్వే సీ ఏస్ఆర్ వెంకటప్ప,కానిస్టేబుల్స్,సానిటరీ ఇన్స్పెక్టర్ మన్సుర్ మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలి

● వనపర్తి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంఆర్ సునీత

**వనపర్తి క్రైమ్, మే31 ప్రభాతవార్త:** పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని,ఇలాంటి దుర్వ్యసనాల వలన కుటుంబాలు ఎన్నో వీధిన పడ్డాయని వనపర్తి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంఆర్ సునిత అన్నారు. శనివారం ప్రపంచ పొగాకు రహిత దినోత్సవం సందర్భంగా వనపర్తి జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో పొగాకు రహిత సమాజాన్ని నిర్మించడంలో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొగాకుకు దూరంగా ఉండి సమాజానికి సానుకూల ఆదర్శవంతునిగా ఉండాలని సూచించారు. అదే విధంగా ధూమపానం చెయ్యము అని పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉంటాము అని మా కుటుంబ సభ్యులను స్నేహితులను పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉంచడానికి ప్రేరేపిస్తామని న్యాయవాదులు, కోర్టు సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ జి. కళార్చన, జూనియర్ సివిల్ జడ్జ్ బి.శ్రీలత కోర్టు సిబ్బంది పాల్గొన్నారు




## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు పకడ్బందీగా నిర్వహించాలి

● జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ



అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

**గద్వాల, మే31,ప్రభాతవార్త:** జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన చాంబర్ లో శనివారం జూన్ 2న నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా వివిధ శాఖల అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవన ఆవరణలో ఉదయం 10:00 గంటలకు నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎలాంటి లోటు పాట్లకు తావులేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖలుసమన్వయంతో పనిచేయాలని సూచించారు. వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా వివిధ శాఖలు ప్రదర్శన స్టాళ్లను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. పట్టణ కేంద్రంలోని స్మృతి వనం, పాతబస్టాండ్ వద్ద గల తెలంగాణ పోరాట యోధుల విగ్రహాల వద్ద, సభాస్థలి వేదికలను పూలతో అందంగా అలంకరించాలని,సభావేదిక, సీటింగ్ ఏర్పాట్లతో పాటు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పోలీసు గౌరవ వందనంతో పాటు వేడుకలలో పోలీసు బందో బస్త్ ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. బాల భవన్, పాఠశాలల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని డిఈఓ కు సూచించారు. వేడుకల ఏర్పాట్లలో ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా విజయవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఆర్డిఓ శ్రీనివాసరావు, ఏఓ భూపాల్ రెడ్డి, డి.ఎస్.పి మొగులయ్య, తహసిల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ దశరథ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అమ్మాయిలను వేధిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు



అవగాహన కల్పిస్తున్న షీటీం పోలీసులు

**నారాయణపేట, మే 31 ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు శనివారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని వైదిక ఉన్నత పాఠశాల, సమ్మర్ కోచింగ్ సెంటర్‌లో విద్యార్థులకు పలు సామాజిక అంశాలు అయిన గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, డ్రగ్స్, గంజాయి, ట్రాఫిక్ చట్టాలు, సెల్‌ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలు,పోటీ పరీక్షల గురించి, లీడర్షిప్ లక్షణాలు తదితర విషయాలపైవిద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షిటీమ్ పోలీసులు బాలరాజు మాట్లాడుతూ సమ్మర్ కోచింగ్‌కు వచ్చి పోయే సమయంలో ఎవరైనా అపరిచితులు అమ్మాయిలను వేధిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ వల్ల భయంతో సూసైడ్ చేసుకునే అవకాశాలుంటాయి. అలాంటి వాటికి దూరంగా ఉండాలని కోరారు. అలాగే ఇంటి నుండి పాఠశాలకు వచ్చిపోయే సమయంలో కొత్త వ్యక్తులను నమ్మరాదని అపరిచిత వ్యక్తుల పట్ల దూరంగా, అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. స్కూల్లో, కాలనీలలో, బస్టాండ్‌లో ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడితే నారాయణపేట షీటీం సెల్ నంబర్ 8712670398కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. అలాగే విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని గంజాయి, డ్రగ్స్‌కి బానిసలై తమ లక్ష్యాలను నెరవేర్చుకోక ఇతర చెడు వ్యసనాలకు అలవాటు పడటం జరుగుతుంది. అలాంటి వాటికి దూరంగా ఉండి చదువుపై శ్రద్ధ కనబరిచి తమ నైపుణ్యాలను పెంపొందించుకొని ఉన్నతంగా ఎదగాలని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలంటే ప్రతిరోజు క్రీడలు ఆడాలని, క్రీడల వల్ల ఆరోగ్యంగా ఉండడంతో పాటు చురుకుదనం, లీడర్ షిప్ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరు లీడర్‌షిప్ లక్షణాలు కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షి టీమ్ పోలీసులు బాలరాజు, జ్యోతి, కవిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రైతులు ఆదాయం వచ్చే ప్రత్యామ్నాయ..

## వ్యవసాయ పంటలపై దృష్టి సారించాలి

కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు సురేష్ కుమార్ , డాక్టర్ అనిల్



రైతులతో మాట్లాడుతున్న శాస్త్రవేత్త సురేష్ కుమార్

**వీపనగండ్ల, మే 31, ప్రభాతవార్త;** రైతులకుఆదాయం వచ్చే ప్రత్యామ్నాయ వ్యవసాయ పంటలపై దృష్టి శాస్త్రవేత్తలు డాక్టర్ సునీల్ సురేష్ కుమార్ రైతులకు తెలియజేశారు కృషి విజ్ఞాన కేంద్రం మదనాపురం వారి సహకారంతో రైతులకు అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు భారత ప్రభుత్వం మే 29 నుండి జూన్ 12 వరకు "వికసిత్ కృషి సంకల్ప్ అబియాన్" అను కార్యక్రమాన్ని క్రమ ద్వారా వ్యవసాయ కార్యక్రమం చేపట్టడం జరిగిందని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త సురేష్ కుమార్ తెలిపారు శనివారం నాడు వీపనగండ్ల గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు, వానాకాలం పంటలకు తీసుకోవాల్సిన యాజమాన్య చర్యలు ప్రభుత్వ సబ్సిడీలు గురించి రైతులకు వివరించారు. అదేవిధంగా మామిడి తోటలో ప్రస్తుతం జూన్ జూలై నెలలో చేపట్టవలసిన సస్యరక్షణ కార్యక్రమం పై రైతులకు వివరించారు రైతులు జూన్ మాసంలో చెట్లను కటింగ్ చేసి దుక్కి దున్ని అటు తర్వాత చెట్టు చుట్టూ పాదులు చేపట్టాలని వారు తెలిపారు తర్వాత చెట్టు బలంగా ఉండడం కోసం సూపర్ పాస్ పెట్టు ఒక ఐదు కిలోలు కేజీ యూరియా ఆఫ్ కేజీ పొటాష్ మూడింటిని మిక్సింగ్ చేసి చెట్టు పాదులలో వేయాలి అని ఆయన తెలియజేశారు అప్పుడే చెట్టు భూమి సారం తీసుకొని బలంగా పెరగడంతో కాపు బాగా రావడానికి అవకాశం ఉంటుందని ఆయన సూచించారు ఆయనతోపాటు భారత వ్యవసాయ పరిశోధన మండలి నూనె గింజల పరిశోధనం శాస్త్రవేత్త డాక్టర్ అనిల్ వివిధ ఉద్యాన మరియు వ్యవసాయ పంటలలో చేయవల్సిన యాజమాన్య చర్యలను వివరించారు. నూతనంగా వస్తున్నటువంటి వరి వంగడాలను రైతులకు తెలియజేశారు ప్రస్తుతం వస్తున్న వరి వంగడాలు రైతులకు తగినన్ని అందుబాటులో రావడంలేదని వచ్చిన వాటిని రైతులు తెలుసుకొని కొంతవరకు పంటలు వేసుకోవాలని ఆయన సూచించారు ఎక్కువ శాతం ఏ ఏ పంటలను వేయాలి అనే విషయము రైతులకు ఎక్కువగా తెలుస్తూ ఉంటుందని ఆయన అన్నారు ప్రతి సంవత్సరము రైతుకు మేలైన వరి వంగడాలను శాస్త్రవేత్తలు తీసుకురావడం జరుగుతుందని ఆయన తెలియజేశారు దీనితోపాటు వేరుసెనగవిత్తనాలను కొత్త వంగడాన్ని తీసుకు రావడం జరుగుతుందని ఆయన తెలిపారు అదే విధంగావీపనగండ్ల క్లస్టర్‌ఉద్యాన శాస్త్రవేత్త, శ్రీకృష్ణపామాయిల్ పంట యాజమాన్యం, వివిధ హార్టికల్చర్ రాయితీ పథకాలపై ఆయన మాట్లాడుతూ రైతులు వ్యవసాయ ఉద్యానవనం ద్వారా ఎలాంటి ఇబ్బందులు పడకుండా రైతులకు సూచనలు సలహాలు ఎప్పటికప్పుడు అందివ్వడం జరుగుతుందని రైతులాది గ్రహించాలని ఆయన సూచించారు అదేవిధంగా రాబోవు కాలంలో వరి ఎక్కువగా పండిస్తే రైతులకు ఇబ్బంది కలిగే అవకాశం ఉంటుందని అందుకోసం రైతులు వేరే వివిధ భువనగింజల ఉత్పత్తులపై ఆధారపడాలని వాటిని ఆయన సూచించారు వ్యవసాయ శాఖఅధికారి డాకేశ్వర్‌గౌడ్, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీకృష్ణ,భూమి ఆరోగ్యంగురించి, సమగ్ర వ్యవసాయంగురించి వివరించారు. పచ్చి రొట్ట పంటలైన జీలుగ, జనుము వాడకంగురించి, వ్యవసాయ శాఖ సబ్సిడీల గురించి వివరించారు.

## చెరుకు రైతులకు సబ్సిడీ బిల్లులు వెంటనే చెల్లించాలి



చెరుకు ఫ్యాక్టరీ కార్యాలయంలో అధికారులకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**ఆత్మకూర్ మే 31,ప్రభాతవార్త;** ఆత్మకూర్ సబ్ డివిజన్ పరిధిలోని చెరుకు రైతులకు చెల్లించాల్సిన సబ్సిడీ బిల్లులను తక్షణమే చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని కృష్ణవేణి చెరుకు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే రాజన్న ఆధ్వర్యంలో శనివారం రోజు ఆత్మకూరు పట్టణంలోని చెరుకు ఫ్యాక్టరీ కార్యాలయంలో డీజీఎం వెంకట నర్సింగరావు ఏజీఎం పాండురంగారావు లకు రైతులతో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మకూర్ సబ్ డివిజన్ పరిధిలో 2025... 26 సంవత్సరానికి సంబంధించి 11 కోట్ల బిల్లులు చెల్లించాలని గత నెలలో విజ్ఞప్తి చేయగా బిల్లులు చెల్లించిన యాజమాన్యం అదేవిధంగా రైతులకు సబ్సిడీ విత్తనాలకు సంబంధించిన బిల్లులు మూడు కోట్ల రూపాయలను తక్షణమే చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఆత్మకూర్ సబ్ డివిజన్ పరిధిలోనే కాకుండా ఉమ్మడి జిల్లాలోని శాంతినగర్ లోను చెరుకు పంట విస్తీర్ణం పెంచేందుకు అధికారులు చొరవ చూపాలని ఆయన కోరారు రైతులకు చెల్లించాల్సిన సబ్సిడీ విత్తనాల బిల్లులు చెల్లించకపోవడంతో ప్రస్తుత వర్షాకాల సీజన్లో రైతులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేసి తక్షణమే బిల్లులు చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా రైతు సంఘం అధ్యక్షులు రాజన్న ఉపాధ్యక్షులు వాసారెడ్డి చెరుకు రైతు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తింపులేని పాఠశాలలపై చర్యలు తీసుకోండి



డీఈఓ రవీందర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం

**మహబూబ్‌నగర్,మే31,ప్రభాతవార్త:** జిల్లాలో గుర్తింపులేని,ప్రభుత్వ అనుమతిలేని పాఠశాలలపై తగిన చర్యలు తీసుకుని విద్యార్థుల భావి బంగారు భవిష్యత్తును కాపాడాలని తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్(ట్రస్మా) జిల్లాశాఖ, పట్టణశాఖ ,రూరల్ ప్రాంతాల బాధ్యులు,ట్రస్మా సభ్యులు శనివారం మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నెం శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. జిల్లా,పట్టణ ప్రాంతాలలో కొన్ని ప్రభుత్వ గుర్తింపులేని పాఠశాలలు ముఖ్యంగా శ్రీచైతన్య,నారాయణలాంటి విద్యాసంస్థలు ఎలాంటి అనుమతులు లేకుండా విద్యాసంస్థల్ని నడుపుతూ విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్నారని వారు ఎమ్మెల్యేకు సమర్పించిన వినతిపత్రంలో పేర్కొన్నారు. గుర్తింపులేని కారణంగా ఈ పాఠశాలల్లో చదివిన విద్యార్థుల పేర్లు యుడైస్‌లోని అపార్‌లో కానీ నమోదు కానందున వారి భవిష్యత్తు అగమ్మగోచరంగా తయారైందని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్లేస్కూల్స్ పేరిట విద్యార్థుల తల్లితండ్రుల నుంచి వేలకు వేలు గుంజుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ గుర్తింపును పొంది తక్కువ ఫీజులతో విద్యార్థులకు నాణ్యమైన,ప్రమాణాలతో కూడిన విద్య నందిస్తూ నిర్వహణ భారంతో బతుకీడుస్తున్న బడ్జెట్ పాఠశాలల మనుగడను కాపాడాలని వారా వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ ముదిరాజ్,పట్టణశాఖ అధ్యక్షుడు వంశీమోహన్‌రెడ్డిలతో పాటు ట్రస్మా జిల్లా ప్రధాన కార్యదర్శి వి క్రాంతికుమార్,కోశాధికారి నరేందర్‌జీ,పట్టణ ప్రధాన కార్యదర్శి పూజితారెడ్డి,కోశాధికారి రాజు,ఈసీ సభ్యులు సత్యనారాయణ,వీరబ్రహ్మచారి,పవన్‌కుమార్‌లతో పాటుకోయిల్‌కొండ మండల ట్రస్మా అధ్యక్షుడు నరేందర్‌జీ,ప్రధాన కార్యదర్శి వెంకటాచారి, ఉపాధ్యక్షుడు రాజేష్,కోశాధికారి రాంచందర్,ఈసీ సభ్యులు కనకయ్య, వెంకట్రామ్‌రెడ్డి,లాలు,జగదీష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం డీఈఓ రవీందర్‌కు వినతిపత్రం సమర్పించారు.

## జూన్ 3 నుంచి రెవెన్యూ సదస్సు

**ఉప్పునుంతల మే31ప్రభాతవార్త:** ఈనెల 3 నుంచి మండలంలోని అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ ప్రమీల తెలిపారు. రెవెన్యూ సదస్సుల కోసం రెండు టీంలుగా ఏర్పాటు చేసి తహసిల్దార్ ప్రమీల ఆధ్వర్యంలో ఒక బృందం, మరొక బృందం ఉప తహసీల్దార్ ఆధ్వర్యంలో గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ ప్రమీల వివరించారు. ఈనెల జూన్ 17 వరకు ఈ రెవెన్యూ సదస్సులు కొనసాగుతాయని ఆమె తెలిపారు. మండలంలోని ప్రజలందరూ,రైతులు రెవెన్యూ సదస్సులకు సహకరిస్తూ, రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ప్రమీల కోరారు.

## కుటుంబ సర్వే పారితోషికం ఇవ్వాలి

**నారాయణపేట, మే 31 ప్రభాతవార్త:** నారాయణపేటలో ఇటీవల ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొన్న సిబ్బందికి ఇప్పటివరకు పారితోషికం చెల్లించలేదని వాటిని చెల్లించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా ప్లానింగ్ ఆఫీసర్ యోగానంద్‌ను కలిసి విన్నవించారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్లానింగ్ అధికారికి సిపిఓ ఫోన్ చేసి మాట్లాడగా త్వరగా చెల్లించే ప్రయత్నం చేస్తున్నామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ, జిల్లా కార్యదర్శి రవికుమార్, నారాయణపేట మండల ప్రధాన కార్యదర్శి చిన్ననరసింహ, మండల బాధ్యులు వెంకటేష్ పాల్గొన్నారు.

## నేడు, 3న మూడు జిల్లా బాస్కెట్ బాల్ జట్టుకు ఎంపిక

**మహబూబ్‌నగర్, మే 31 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా బాస్కెట్ బాల్ సంఘం ఆధ్వర్యంలో నేడు 3న 3 జిల్లా బాస్కెట్ బాల్ బాల బాలికల జట్లకు ఎంపికలు నిర్వహిస్తున్నట్లు మహబూబ్‌నగర్ జిల్లా బాస్కెట్ బాల్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మాక్సూద్ బిన్ అహ్మద్ జాకీర్, నసురుల్లా హైదరాబాద్ తెలిపారు. ఈ ఎంపికలు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని స్టేడియం మైదానంలో ఉదయం 10 గం.లకు క్రీడాకారులు నివేదించాలని తెలిపారు. జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు ఈనెల 4,5వ తేదీలలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఇండోర్ అవుట్ డోర్ బాస్కెట్ బాల్ క్రీడా ప్రాంగంలో జరిగే ఒకటవ తెలంగాణ రాష్ట్ర స్థాయి 3న 3 బాస్కెట్ బాల్ బాల బాలికల ఛాంపియన్షిప్ పోటీలలో నివేదిస్తామని పేర్కొన్నారు. వివరాలకు 94405 90440, 8897985455 నెంబర్లను సంప్రదించాలని ఆకాంక్షించారు.

## ఉపకార వేతనాల గడువు జూన్ 30 వరకు పొడగింపు

**గద్వాల, మే 31,ప్రభాతవార్త:** 202425 విద్యా సంవత్సరానికి గాను పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనముల దరఖాస్తు తేదీని జూన్ 30 వతేదీ వరకు పొడిగించినట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి సరోజ ఒక ప్రకటనలో తెలిపారు. కావున జిల్లాలోని ఎస్సీ/ ఎస్టీ/బీసీ/ మైనారిటీ విద్యార్థిని/ విద్యార్థులు వారి అర్హతను బట్టి పోస్ట్ మెట్రిక్ కోర్సులు చదువుతున్న ఫ్రెష్ మరియు రెన్యువల్ విద్యార్థిని/ విద్యార్థులు తమ వివరాలను వెబ్సైట్‌నందు దరఖాస్తు చేసుకోవాలని ఈ విషయాన్ని ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపాల్ మరియు ప్రైవేట్ కళాశాల యాజమాన్యం తమవిద్యార్థుల వివరాలనునమోదు చేయించాలని తెలిపారు.

## బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌లో ఎస్సీ విద్యార్థులు దరఖాస్తులు

**గద్వాల, మే 31,ప్రభాతవార్త:** 2025 .26 విద్యా సంవత్సరం జిల్లాలోని బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ యందు ఎస్.సి కులమునకు చెందిన విద్యార్థిని, విద్యార్థుల నుండి 1 నుండి 5వ తరగతి వరకు దరఖాస్తులు కోరుతున్న ట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి సరోజ ఒక ప్రకటనలో తెలిపారు. ఒకటవ తరగతి దరఖాస్తు చేసుకునే విద్యార్థులు కుల,ఆదాయము, రెసిడెన్స్ ధ్రువపత్రాలు,పుట్టిన తేదీ(01.06.2019నుండి 31.05. 2020 మధ్య జన్మించినవారై ఉండాలి) సర్టిఫికెట్, ఆధార్, రేషన్ కార్డు మరియు 5 వ తరగతి దరఖాస్తు చేసుకునే వారు 4వ తరగతి పాసైన బోనఫైడ్ ఒరిజినల్ సర్టిఫికెట్ కుల, ఆదాయ, స్థానిక, ఆధార్, రేషన్ ధ్రువ పత్రాలపై గెజిటెడ్ అధికారిచేఅటెస్ట్ చేసి సమర్పించవలెను. విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం పట్టణ ప్రాంతాల వారికి రూ.2:00 లక్షలు గ్రామీణ ప్రాంతాల వారికి రూ.1.50 లక్షలు ఉన్నవారు పైన తెలిపిన ధ్రువ పత్రాలను దఖాస్తు ఫారంకు జతచేసి మే 31 నుండి జూన్ 16వ తేదీ వరకుడీటీడీవీ కార్యాలయం నందు సమర్పించాలని కోరారు. ప్రతి కుటుంబం నుండి ఒక్కరికి మాత్రమే అర్హత కలదని అన్నారు. ఇతర వివరములకు మరియు దరఖాస్తు ఫారం కొరకు షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి కార్యాలయంను సంప్రదించాలని షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి సరోజ ప్రకటన ద్వారా తెలిపారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి

**చిన్నచింతకుంట, మే31 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి పథకం కింద మండలంలోని ఆయా గ్రామాలలో భూ సమస్యల పరిష్కారానికై జూన్ 3 నుంచి 19 వరకు రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు మండల తహసిల్దార్ ఎల్లన్న శనివారం తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సులను రెండు టీంలుగా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. మొదటి టీంకు తహసిల్దార్ ఎల్లన్న, రెండవ టీమ్‌కుడిప్యూటీ తహసిల్దార్ చంద్రశేఖర్‌ల ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తారు. జూన్ 3న ఎదులాపూర్, 4న బండర్ పల్లి, 5న ఉంద్యాల, 6న లాల్ కోట, 9న పర్దీపూర్, 10న పళ్ళమర్రి ,11న సీసీ కుంట, 12న మద్దూర్, అల్లీపూర్, 13న దమగ్నాపూర్, 16న గూడూర్, లక్ష్మీదేవిపూర్, 17న కురుమూర్తి, సీతారాంపేట, 18న నెల్లికొండి, వడ్డేమాన్, 19న అమ్మాపూర్ గ్రామాలలో రెవిన్యూ సదస్సులను ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసినట్లు తహసిల్దార్ తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల రైతులు తమ భూ సమస్యలను రెవెన్యూ సదస్సులోని అధికారుల దృష్టికి తీసుకు వచ్చి పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## యోగాతో మానసిక ఒత్తిడి దూరం

**చిన్న చింతకుంట, మే31 ప్రభాతవార్త:** యోగాతో మానసిక ఒత్తిడి దూరం చేయవచ్చని యోగ శిక్షకులు పి. రేణుక, కె.శ్రీనివాస్‌లు తెలిపారు. అంతర్జాతీయ యోగాదినోత్సవం సందర్భంగా శనివారంమండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలోని ఆయుష్ కార్యాలయంలో వైద్య సిబ్బంది రోగులకు యోగ శిక్షణను ఇచ్చారు. యోగా చేయడం వల్లకోపం, నిద్రలేమి దూరమై ప్రశాంతంగాఉంటారన్నారు. యోగతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని అందుకే ప్రతిరోజు ప్రతి ఒక్కరు యోగ సాధన చేయాలనివారు సూచించారు. ప్రాణయామం,యోగా నిద్ర వంటి పద్ధతుల ద్వారా అధిగమించే మార్గాలపైఅవగాహన కల్పించారు.



## గురుకుల కార్యదర్శిని ప్రభుత్వం సస్పెండ్ చేయాలి


మాట్లాడుతున్న సామాజిక ఉద్యమకారుడు డా. ప్రేమ్ కుమార్

**ఇటిక్యాల, మే 31 ప్రభాతవార్త:** గురుకుల పాఠశాలల్లో విద్యార్థులు తమ పని తాము చెయ్యాలని వారితో టాయిలెట్స్ క్లీన్ చేయిస్తూ పాఠశాల విద్యార్థులుచే అన్ని రకాల పనులు చేయిస్తూ గురుకుల పాఠశాలను హీనంగా చూస్తున్న గురుకుల కార్య దర్శి అలుగు వర్షిణిని వెంటనే సస్పెండ్ చెయ్యాలని సామాజిక ఉద్యమకారుడు డా. ప్రేమ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఈ సందర్భంగా పలువురుతో కలిసి ఆయన మాట్లాడుతూ చదువుకునే విద్యార్థుల జీవితాలతో ఆడుకునే మనస్తత్వం ఉన్న ఇలాంటి అధికారిని వెంటనే సస్పెండ్ చెయ్యాలని పాఠశాలలో చదువుకునే విద్యార్థులతోనే పని చేయించడం అంటే వాళ్ళ ఏకాగ్రత ను దెబ్బతీయడమే అని వారిని చదువుకు దూరంగా ఉంచే ఉద్దేశ్యమని ఇందులో రాష్ట్ర గురుకుల కార్యదర్శిగా పనిచేస్తున్న అలుగు వర్షిణి వ్యవహార శైలి ఉంద ని కానీ విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులకు చదువు మాత్రమే ముఖ్యం అని చదువుకొరకే విద్యార్థులు పాఠశాలలకు వస్తారే తప్ప పనులు చేయడానికి కాదని ఈ విషయాన్ని గురుకుల కార్యదర్శిగా ఉన్న అలుగు వర్షిణి ఆలోచించాలని ఇలాంటి వ్యవహారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిం చిన కార్యదర్శిని ప్రభుత్వం ఆ అధికారిని వెంటనే సస్పెండ్ చెయ్యాలని సామాజిక విప్లవకారుడు డా. ప్రేమ్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు.

## యుద్ధవిద్యలలో స్త్రీలను ప్రోత్సహించిన వ్యక్తి రాణి అహల్యాబాయి హోల్కర్

■ మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు అహన్యరాజు



మాట్లాడుతున్న బిజెపి మహిళా నాయకురాలు

**వనపర్తి రూరల్, మే 31 ప్రభాతవార్త:** యుద్ధ విద్యలలో స్త్రీలను ప్రోత్సహించి ఒక మహిళ సేనను ఏర్పరిచారని మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు అహన్య రాజు అన్నారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలో మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అశ్విని రాధ అధ్యక్షతన పుణ్య శ్లోక, లోకమాత రాణి అహల్య భాయి 300వ జన్మదినోత్సవం పురస్కరించుకొని మహిళలతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ ఒక సాధారణ భారతీయ మహిళ అసాధారణ పరిస్థితులు ఎదురైనప్పుడు అస మానమైన ప్రజ్ఞ కనబరుస్తూ వీరనారిగా మారుతుందదానికి రాణి అహల్యాబాయి హోల్కర్ ఒక ఉదాహరణ అని, మహారాష్ట్రలోని చౌండి గ్రామంలో జన్మించిన అహల్యాబాయి మరాఠా సర్దార్ ఖండేరావుని వివాహం చేసుకొని 19 ఏళ్లకే యుద్ధంలో భర్త మరణించినా మామ నేర్పిన యుద్ధ విద్యలు, రాజనీతి, పరిపాలనలో రాటుదేలి మామ చనిపోయిన తర్వాత సంవత్సర కాలానికే తన ఏకైక కుమారుడుకూడా మృతి మృతి చెందాడు. అహల్యాబాయి హోల్కర్ అందరినీ పోగొట్టుకున్నా ధైర్యం కోల్పోకుండా తన రాజ్య ప్రజలకు నేనున్నాను అంటూ ఇండోర్ సామ్రాజ్య రాణిగా బాధ్య తలు స్వీకరించారని తెలిపారు. రాణి అహల్యాబాయి తనరాజ్యంలోనే కాకుండా దేశవ్యాప్తంగా ద్వారక, వారణాసి, నాసిక్,గయ, వైద్యనాథ్,కాశీ, మధుర, ఉజ్జయిని, రామేశ్వరం, అయోధ్య, హరిద్వార్, సోమనాథ్‌లోని ప్రముఖ సోమనాథేశ్వర ఆలయాన్ని కూడా పునర్నిర్మించారని, కాశీ క్షేత్రంలోని విశ్వనాథుని ఆలయం నిర్మించి హిందూ ధర్మ పునరుద్ధరణ కోసం విశేషమైన కృషి చేసి చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయారని భారతీయ సంస్కృతికి ఆమె చేసిన కృషికి గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆమె పేరిట స్త్రీశక్తి పురస్కారాన్ని నెలకొల్పారని ఇండోర్ అంతర్జాతీయ విమా నాశ్రయానికి రాని అహల్యబాయి విమానాశ్రయంగా నామకరణం చేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, మహిళానాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేవరకద్రలో ఉచిత యోగ శిక్షణ

**దేవరకద్ర, మే 31 ప్రభాతవార్త:** దేవరకద్ర మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ఉచిత యోగా శిక్షణ కార్యక్రమం యోగ ఇన్‌స్ట్రక్టర్ సురేష్ ఆధ్వర్యంలో దేవర కద్ర మండలం సంబంధించిన యువతీ యువకులకు ఒక గంట యోగా శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దేవరకద్ర మండల మెడికల్ ఆఫీసర్ సురేష్ చంద్ర హాజరయ్యారు. యోగా చేయడం వల్ల యోగ ఉదయం నుంచి 9 గంటల వరకు ఈ కార్యక్రమానికి ఎవరైనా రావచ్చు అని అన్నారు. యోగ చేయడంతో మోకాళ్ళ నొప్పులు కానీ బీపీ షుగర్ అలాంటివి కీళ్ల నొప్పులకు చూపు పెంచుకోవడంతో పాటు విద్యార్థులకు విద్యాపరంగా జ్ఞానము పెంపొందించుకొనుటకు ఉపయోగపడుతుందని పక్షవాతం కూడా యోగ చేసినట్లయితే రాదని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## శిక్షణతో మెరుగైన ఫలితాలను సాధించాలి


క్రీడాకారులను సన్మానిస్తున్న దృశ్యం

**మక్తల్, మే 31 ప్రభాతవార్త :** గత నెల రోజులుగా ఈనాడు లక్ష్య కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో మక్తల్ పట్టణంలో నిర్వహించిన వేసవి క్రీడా శిక్షణ శిబిరంలో శిక్షణ పొందిన క్రీడాకారులు త్వరలో జరిగే రాష్ట్ర,సాయి పోటీల్లో మెరుగైన ఫలితాలను సాధించాలని డివైఎస్ఓ వెంకటేష్ శెట్టి అన్నారు. శిక్షణ శిబిరం ముగింపు సందర్భంగా శనివారం క్రీడాకారులకు జ్ఞాపికలను అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. దాదాపు నెల రోజుల పాటు మక్తల్ ప్రాంతంలోని క్రీడాకారులకు వివిధ అంశాల్లో ఉచితంగా శిక్షణ అందించడం అభినందనీయమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కోచ్ జగదీష్ తో పాటు జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను శాలువాలతో ఘనంగా సన్మానిం చారు.కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ రేవతి, కోచ్ జగదీష్, రిటైర్డ్ హెచ్ఎం భాస్కర్, క్రీడాకారులు విశాలాక్షి, రాజేశ్వరి, అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమమే తమ ధ్యేయం

**టీయూడబ్ల్యూజే ఐజేయు నారాయణపేట జిల్లా అధ్యక్షులు కోయిలకొండ నారాయణరెడ్డి**

**నారాయణపేట టౌన్, మే31 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమమే తమ ధ్యేయమని టి యు డబ్ల్యూజే ఐజేయు నారాయణపేట జిల్లా అధ్యక్షులు కోయిల కొండ నారాయణరెడ్డి అన్నారు. 2025, 26 విద్యా సంవత్సరానికి సంబంధించి అక్రిడేషన్ కార్డు కలిగిన జర్నలిస్టు పిల్లల ఉచిత విద్య అమలుకు సంబంధించి టియుడబ్ల్యూజే ఐజేయు ఆధ్వ ర్యంలో శనివారం డీఈవో గోవిందరాజుకు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా డిఇఓ జర్నలి స్టు పిల్లలకు కార్పొరేట్ పాఠశాలల్లో ఉచిత విద్య అమలుకు సంబంధించి సర్కులర్‌ను యూనియన్ నాయకులకు అందించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు కే.నారా యణరెడ్డి మాట్లాడుతూ అక్రిడేషన్ కార్డు కలిగిన జర్నలిస్టు మొదటి పిల్లలకు 100 శాతం రాయితీ రెండవ వాళ్లకు 50 శాతం ఫీజు రాయితీ ఉంటుందన్నారు.ఈఅవకాశాన్ని అక్రిడేషన్ కార్డుకలిగిన జర్నలి స్టులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం తమ యూనియన్ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు.త్వరలోనే ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో జర్నలిస్టుల శిక్షణ తరగతులను నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర డిజిటల్ మీడియా కార్యవర్గ సభ్యులు రఘు గణప, నక్క శ్రీనివాస్, విద్యా శాఖ కన్వీనర్ ఆకుల రాజేష్, హెల్త్ కన్వీనర్ సంజీవ ప్రకాష్, యాదగిరి ప్రవీణ్, నరసింహ, ప్రచార కార్యదర్శి సులిగేమ్ సురేష్ పాల్గొన్నారు.


డీఈఓ గోవిందరాజుకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

మన తెలంగాణ సంస్కృతి సాంప్రదాయానికి ప్రతీక..

# బొడ్రాయి బోనాల పండుగ

■ జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి

**జడ్చర్ల (బాలానగర్), మే 31 ప్రభాతవార్త:** బొడ్రాయి పండుగ బోనాల ఉత్సవాలు మన తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి పేర్కొన్నారు. శని వారం బాలానగర్ మండలంలోని తిరుమలగిరి గ్రామ పంచాయతీలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో బొడ్రాయి పండుగ, కోట మైసమ్మ బోనాల ఉత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని బొడ్రాయి పూజా కార్యక్రమంతో పాటు, బొడ్రాయికి అభిషేకం చేసి, కోట మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి పండుగ మన సంస్కృతి సాంప్రదాయ ప్రకారం


ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే


జనసంద్రమైన తిరుమలగిరి

నిర్వహించుకోవడం శుభ సూచకమన్నారు. పండుగల సంద ర్భంగా గ్రామాలలో ఆధ్యాత్మిక వాతావరణం, ప్రశాంతత నెలకొం టుందని అన్నారు. దూర ప్రాంతాలలో ఉన్న ఆడపడుచులందరి తమ ఇళ్లకు పిలుచుకొని కుటుంబ సమిష్టిగా పండుగ జరుపు కోవడం అభినందనీయమని పేర్కొన్నారు. బొడ్రాయి పండుగ సందర్భంగా తిరుమలగిరి గ్రామం జనసంద్రన్ని తలపించింది. గ్రామంలోని పెద్దలు యువకులు మహిళలు భక్తి భావాలతో బోనాల ఊరేగింపు చేశారు.ఈ ఉత్సవాలలో మాజీ ఎంపీటీసీ వెంకట్ రామ్‌నాయక్, మాజీ సర్పంచులు రాంజీనాయక్, హను మంతు నాయక్, జగన్ నాయక్, తిరుపతి, సీనియర్ నాయకులు తిరుమలయ్య, మోహన్ నాయక్, శ్రీనాథ్ నాయక్, రవి నాయక్, లింగం,రాజునాయక్, రాందాస్ నాయక్, అంజయ్య, చంద్రమోళి, శ్రీశైలం, భద్రు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జడ్చర్లకు మరో రెండు సబ్ స్టేషన్లు

■ రూ 7.17 కోట్లతో రూపుదిద్దుకోనున్న ఉప కేంద్రాలు

■ జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి వెల్లడి

**జడ్చర్ల, మే 31 ప్రభాతవార్త:** జడ్చర్ల నియోజకవర్గానికి మరో రెండు కొత్త 33/11కెవి సబ్ స్టేషన్లను మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని జడ్చర్ల ఎమ్మెల్యే జనం పల్లి అనిరుధ్‌రెడ్డి తెలిపారు. మిడ్జిల్ మండలంలోని మున్న నూరు, జడ్చర్ల మండలంలోని పెద్దపల్లి (చిన్నపల్లి) గ్రామాలలో ఈ కొత్త సబ్ స్టేషన్ లను నిర్మించనున్నట్లు ఆయన చెప్పారు. పెద్దపల్లి (చిన్నపల్లి) గ్రామాలలో ఏర్పాటుచేసే సబ్ స్టేషన్ ను రూ 3.56కోట్లవ్యయంతోను,మిడ్జిల్‌మండలంలోని మున్ననూర్ రూ.3.61 కోట్ల వ్యయంతోను నిర్మించనున్నట్లు ఆయన వివ రించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతజడ్చర్ల నియోజకవర్గంలో ఇదివరకే 9సబ్ స్టేషన్ లు మంజూరు కాగా, ఇప్పుడు కొత్తగా మంజూరైన రెండు సబ్ స్టేషన్‌లతో కలిపి నియోజకవర్గానికి కాంగ్రెస్ హయాంలో వచ్చి నసబ్ స్టేషన్‌ల సంఖ్య11కు పెరిగింది.దీంతో నియోజక వర్గంలో విద్యుత్‌సమస్యలు తీరనున్నాయని అనిరుధ్‌రెడ్డి హామీ ఇచ్చారు.

## పంటల సాగుపై రైతులకు శాస్త్రవేత్తల సూచనలు


కరపత్రాలను విడుదల చేసిన వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు

**ఇటిక్యాల, మే 31 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గ్రామాలలో గల రైతులు వ్యవసాయంలో ఖరీఫ్ సీజన్లో రైతులు పంటల సాగుపై శాస్త్రవేత్తలు అలాగే వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు సలహాలు పాటించి పంటల సాగుపై దిగుబడులు సాధించాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు డా. శ్రీధర్, డా. జి. ఈశ్వర్ రెడ్డి రైతులకు వివరించారు. శనివారం మండల పరిధిలోని పుటాన్ దొడ్డి రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి రవికుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం పై ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం పై ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన పాలెం వారి ఆధ్వర్యంలో శాస్త్రవేత్తలు డా. శ్రీధర్, డా. జి.ఈశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్త డా. శ్రీధర్ మాట్లాడుతూ వర్షాధార వ్యవసాయంలో నీటిని సంరక్షించే చర్యలు పంట మార్పి డితో కలిగే ప్రయోజనాలు పంటల దిగుబడి చెట్ల పెంపకం వల్ల కలిగే లాభాలపై రైతులకు వివరించారు. అదేవిధంగా వ్యవసాయ శాస్త్రవేత్త డా. జి ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ యూరియా వాడకం సరైన మోతాదులో రైతులు వాడాలని అలాగే రైతులు ఎరువులు విత్తనాలు క్రిమిసంహారక మందులుఉన్నచోట బిల్లులకు సంబం ధించి రసీదును భద్రపరుచుకోవాలని వర్షాల కారణంగా పంటలు నష్టం జరిగినప్పుడు అలాగే ఇతర ఏవైనా సమస్యలు వచ్చిన ప్పుడు అవి ఉపయోగపడతాయని రైతులకు వారు వివరించారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి రవికుమార్ మాట్లా డుతూ మండల పరిధిలోని రైతులు ఖరీఫ్ సీజన్లో రైతులు ఆయా పంటల సాగు పై వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించిన ప్రకారం పంటలు సాగు చేసుకుని మంచి దిగుబడి పొందాలని నకిలీ విత్తనాలు కొనరాదని ఎరువులకు విత్తనాలకు క్రిమిసంహారక మందులకు సంబంధించి కచ్చితంగా బిల్లులు పొందాలని వ్యవ సాయ శాఖలో ప్రస్తుతం అమలవుతున్న పథకాలను వివరించారు. ఉద్యానవన శాఖ అధికారి మాట్లాడుతూ. ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతులకు అందే ప్రయోజనాలపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాల ఏఈవోలుహిమబిందు, సంధ్య, ప్రవళిక, మానస, నరేష్,ఆయిల్ షెడ్‌ఫీల్డ్ ఆఫీసర్ రామకృష్ణ రైతులు పాల్గొన్నారు.

## స్వాతంత్రం నుండి బీసీలకు హక్కులు దక్కలే


రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న బీసీ సంఘం నాయకులు

**బిజినేపల్లి, మే 31 ప్రభాతవార్త:** స్వాతంత్రం సిద్ధించి 75 ఏళ్లు గడుస్తున్నా బీసీలకు దక్కాల్సిన హక్కులు రాకపోవడం వల్ల జనాభాలో 56 ఉన్న బీసీలు తీవ్ర నష్టానికి గురి అవుతున్నారని శనివారం నిర్వహించిన రిలే నిరాహారదీక్షలో బీసీ సంఘం నాయ కులు ఆవేదన వెలిబుచ్చారు. బిసి చైతన్య వేదిక జాతీయ అధ్య క్షులు డా. అజయ్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణలో విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని కోరారు. చదువుకున్న బీసీ విద్యా ర్థులకు ఆర్టికల్ 15 సబ్ క్లాస్ (5) ఆధారంగా ప్రైవేటులో బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం నందు బీసీ యువకులకు 56 అవకాశాలు ఇవ్వాలన్నారు. జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గంగనమోని కిరణ్ మాట్లాడుతూ చట్ట సభలలో బీసీ రిజర్వేషన్ అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం వెంటనే చట్టబద్ధమైన బీసీ కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు.తెలంగాణలో బీసీ సబ్‌ప్లాన్ ఏర్పాటు చేసి, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి బడ్జెట్లో బీసీలకు రూ.20 వేల కోట్లు కేటాయించి బీసీ కుల వృత్తుల వారికి ఆర్థిక సహాయాన్ని అందజేయడానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణ బీసీ విద్యార్థులందరూ విదేశాలలో ఉన్నత విద్య చదవడానికి కావలసిన ఓవర్సీస్ స్కాలర్షిప్‌ల సంఖ్యను పెంచాలన్నారు. ప్రతి మండల కేంద్రంలో బీసీ భవన్‌ను నిర్మించాలన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవోకు అందించారు. ఈ దీక్షలో బీసీ సంఘం నాయకులు పచ్చిపాల సుబ్బయ్య, శ్రీనివాస్ యాదవ్ శ్రీనివాస్ సాగర్, అంతటి రాజేందర్ గౌడ్, దాసర్ల వెంకటస్వామి, ఈర్ల చంద్రమౌళి, ఇండ్ల శ్రీనివాసులు, భగవంతు గౌడ్, మనోహర్ యాదవ్, సత్యశీల సాగర్, అల్లోజి శివ, రఘుబాబు, నరేందర్ గౌడ్, శంకర్‌గౌడ్, శివ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## పౌర హక్కులపై అవగాహన కల్పించిన పోలీసు, రెవెన్యూ అధికారులు


అవగాహన కల్పిస్తున్న పోలీసులు

**నారాయణపేట, మే31 ప్రభాతవార్త:** ప్రతి నెల చివరి తేదిన పౌర హక్కుల దినోత్సవం (సివిల్ రైట్స్ డే) నిర్వహించడం జరుగుతుంది అని నారాయణపేట జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్, రెవెన్యూ అధికారులు కొన్ని గ్రామాలను సంద ర్శించి ప్రతి నెల పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. కొన్ని సంవత్సరముల క్రితం కుల వివక్ష ఉండేది అని ప్రస్తుతం అంతగా లేనప్పటికీ అక్కడక్కడ గ్రామాలలో ఉన్న అసమానతలను అంటరానితనాన్ని, కుల వివక్ష ను నిర్మూలించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని దానికి కృషి చేయాలని అన్నారు. కుల నిర్మూలనకు, ఎస్సీ ఎస్టీ కులాల వారిని చైతన్య పరుచుటకు, వారిని అభివృద్ధి వైపు నడిపించుటకు పోలీస్, రెవెన్యూ శాఖల అధికారుల సమన్వయంతో పౌరహక్కుల రక్షణ దినోత్సవం నిర్వహించడం జరుగుతుంది అన్ని కులాలకు చెందిన వారిని వారితో సమావేశం నిర్వహించి ఎస్సీ ఎస్టీ అట్రాసిటి చట్టం 1989 ఈ చట్టం యొక్క విశిష్టత , వినియోగించే విధానాల గురించి,పోక్సో చట్టం,పౌర హక్కుల రక్షణ చట్టం మొదలగు చట్టాలను అమలు చేయు విధానం గురించి అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకురావడం కుల వివక్ష నిర్మూలనపై అవగాహన కల్పించడం వల్ల అందరికి అవగాహన చైతన్యం ఉంటుం దని అన్నారు. పౌర హక్కుల దినం నిర్వహించడం గ్రామాల్లో ఇంకా కుల వివక్ష అంటరానితనము దళితుల భూవివాదాలు మహిళలపై అత్యాచారాలు నిరోధించడం జరుగుతుందన్నారు. కులం పేరుతో ఎవరినైనా దూషిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని, అంటరానితనం నేరమన్నారు. కులమతాల్లో తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా ఐకమ్మత్యగా ఉండాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు, రెవెన్యూ అధికారులు గ్రామ పెద్దలు, ప్రజలు మొదలగు వారు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఏకరూప దుస్తులను సిద్ధం చేసుకోవాలి



షేక్‌పల్లిలో మహిళా శక్తి కుట్టు కేంద్రాన్ని సందర్శించిన అధికారులు

**ఇటిక్యాల, మే 31 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలు జూన్ 12న ప్రారంభమవుతున్న సందర్భంగా విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టి సిద్ధంగా ఉంచుకోవాలని అలాగే వాటిని కొలతల ప్రకారం దుస్తులను కుట్టేలా చూడాలని సేర్ప్ డైరెక్టర్ జాన్సన్ మహిళలకు సూచించారు. శనివారం మండల పరిధిలోని షేకుపల్లి గ్రామంలో మహిళా శక్తి కుట్టు కేంద్రాన్ని సెర్ప్ డైరెక్టర్ జాన్సన్ సందర్శించారు. ఈ సందర్భంగా డిఆర్‌డిఏ ఆధ్వర్యంలో మహిళా శక్తి కుట్టు కేంద్రం ద్వారా మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు ప్రభుత్వం ఏటా 2 జతల ఏకరూప దుస్తులను పంపిణీ చేస్తుండగా అందుకు సంబంధించిన దుస్తులను మహిళా శక్తి కుట్టుకేంద్రం ద్వారా కొలతల ప్రకారం సిద్ధం చేస్తుండగా ఆ కేంద్రాన్ని వారు పరిశీలించి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఆర్డిఓ. డిపిఎం రామ్మూర్తి. ఏటీఎం కురుమన్న, సీసీలు, వివోఏలు, మహిళా ట్రైనర్ పద్మావతి, మహిళా ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ సైకిల్ దినోత్సవ ర్యాలీని విజయవంతం చేద్దాం!

**నారాయణపేట టౌన్, మే31 ప్రభాతవార్త:** ప్రపంచ సైకిల్ దినోత్సవ సందర్భంగా జూన్3న నారాయణపేట పట్టణంలో సిటిజెన్స్ క్లబ్ యోగ సెంటర్ నుండి మున్సిపాలిటీ సెంటర్ చౌకు, వీర సావర్కర్ చౌరస్తా సత్యనారాయణ చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా మున్సిపల్ పార్క్ సిటిజెన్ క్లబ్ వరకు కొనసాగుతుందని పతంజలి యోగ సమితి సభ్యులు నారాయణపేట ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిరోజు సైకిల్ తొక్కడం వలన ఎలాంటి ఇంధనం అవసరం లేని వాహనం సైకిల్ అన్నారు. సైకిల్ వాడకం వల్ల రోగ నిరోధక శక్తిని పెంపొందిం చడం కండరాల శక్తి పెంపొందిస్తుందన్నారు. ఆరోగ్యకరమైన జీవన శైలిని పెంపొందించడం. మన దైనందిన జీవితములో సైకిల్ వాడకాన్ని పెంపొందించాలనే సంకల్పంతో మనమందరం ఈ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేద్దామన్నారు. సైకిల్ ర్యాలీలో పాల్గొనేవారు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

## ఎస్సీ, ఎస్టీ న్యాయవాదులకు శిక్షణ తరగతులు

**గద్వాల, మే 31,ప్రభాత వార్త:** ఎస్సి,ఎస్టి న్యాయవాదులకు లీగల్ ప్రాక్టికల్,ప్రాక్టీస్రాంరెడ్డితో శనివారం క్లాసులు ఎస్వీఎం నారాయణ గౌడ్ కాలేజీలో క్లాసులు నిర్వహించడం జరిగింది. ఎస్సి,ఎస్టి అడ్వకేట్ లకు క్లాసులు నిర్వహించి అవేర్నెస్ కల్పించిన రఘురాం రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ ఎస్టీ అడ్వకేట్ అసోసియేషన్ అధ్యక్షుడు పి విజయకుమార్, యాకోబు,నాగయ్య రమేష్,బలిగెర హుస్సేన్‌తదితరులు పాల్గొని అందరికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే అకామిడేషన్ కల్పించిన ఎస్వీఎం నారాయణగౌడ్ కి కూడా ఎస్సి ఎస్టి జిల్లా కమిటీ ప్రిన్సిపల్ నారాయణగౌడ్‌కి కూడా కృతజ్ఞ తలు తెలిపారు. అలాగే ఇక ముందు జరగబోయే రియల్ ప్రాక్టికల్ క్లాస్సెస్‌కు ఎస్సీ,ఎస్టీ అడ్వకేట్లు అందరూ విధిగా హాజరు కావాలని కోరారు.

## కొనసాగుతున్న శిక్షణ తరగతులు

**మానవపాడు, మే31 ప్రభాతవార్త:** విద్యాభివృద్ధికి శిక్షణ తరగతులు ఎంతో ఉపయోగపడతాయని ఉపాధ్యాయులు నూతన విద్యా విధానాన్ని అలవర్చుకోవాలని కోర్సు డైరెక్టర్ శివప్రసాద్ అన్నారు. అలంపూర్ చౌరస్తాలోని విశ్వశాంతి జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయుల శిక్షణ తరగతులు నాలుగవ రోజు శనివారం కొనసాగాయి. నియోజకవర్గంలోనిఅల్లంపూర్ మానవపాడు, ఉండవల్లి, రాజోలి వడ్డేపల్లి, ఇటిక్యాల మండలాల ఉపాధ్యా యులు శిక్షణ తరగతులకు హాజరయ్యారు. ఆయా సబ్జెక్టుల వారిగా ఉపాధ్యాయులకు శిక్షణను ఇచ్చారు. ప్రొ॥ హరగోపాల్ గణిత సబ్జెక్టుపైన వివరించారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎం హేమలత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు జిల్లా ఇంఛార్జ్‌గా జితేందర్ రెడ్డిని నియమించిన ప్రభుత్వం

**గద్వాల, మే 31,ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లాలో జరిగే రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణకు ఇంచార్జి గా ఢిల్లీలో ప్రభుత్వం ప్రత్యేక ప్రతినిధి, ప్రభుత్వ సలహా దారు, మాజీ లోకసభ పక్ష నాయకులు, మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి ని నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు ఉత్తర్వులు జారీ చేశారు.జూన్ న జితేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం పై జాతీయ జెండాను ఎగుర వేస్తారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ది దారులకు, రాజీవ్‌యువ వికాసం లబ్దిదారులకు, గ్రామ పరిపాలన అధికారులకు నియామక పత్రాలు ఇవ్వనున్నట్లు సమాచారం.

## పదవి విరమణ మహోత్సవంలో పాల్గొన్న అడిషనల్ కలెక్టర్

**అయిజ, మే31,ప్రభాతవార్త;** మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ఎంపీడీవో వెంకటయ్య ఉద్యోగ విరమణ మహోత్సవంలో శనివారం జిల్లా అడిషనల్ కలెక్టర్ నర్సింగరావు పాల్గొన్నారు ఈ సందర్భంగా పదవీ విరమణ పొందుతున్న ఎంపీడీవోను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉద్యోగి తన జీవితంలో ఉద్యోగ విరమణ అనేది ఎంతో ప్రధానమని ఉద్యోగ బాధ్యతలు సక్రమంగా నిర్వహించి మంచి గుర్తింపు తెచ్చుకున్న వ్యక్తి అని గుర్తు చేశారు అనునిత్యం ఉద్యోగ బాధ్యతను సక్రమంగా నిర్వర్తించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఇందులో భాగంగానే పదవి విరమణ అనేది కూడా తప్పనిసరి అని దీంతో వారు కుటుంబ సభ్యులు మధ్య సుఖ సంతోషాలతో సమయం గడపాలని ఆకాంక్షి ంచారు. కార్య క్రమంలో డిపిఓ నాగేంద్రం, మండల తాసిల్దార్ జ్యోతి, ఎంఈఓ డి.రాములు,రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు మరియు వివిధ మండ లాల ఎంపీడీవోలు గ్రామ పంచాయతీల కార్యదర్శులు ,ఎన్ఆర్ఈ జీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు గుర్తుండిపోయేలా సేవలు అందించాలి

**ఖిల్లా గణపురం, మే31, ప్రభాతవార్త;** ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు గుర్తుండిపోయేలా సేవలు అందించాలని తహసిల్దారు సుగుణ అన్నారు. శనివారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో అటెండర్ ఖాజాబీ పదవీ విరమణ సందర్భంగా ఆమెకు శాలువా కప్పి అభినందించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండేది కిందిస్థాయి సిబ్బంది అటెండర్‌లని వారు ప్రజలకు చూపించే ప్రేమాభిమానాలే గుర్తింపునిస్తాయన్నారు.సేవలు అందజేసిన వారిని ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని ప్రభుత్వం నుండి వేతనం పొందుతున్నందుకు ప్రజలకు సేవ చేయడం ప్రభుత్వ ఉద్యోగులకు మహాభాగ్యం అన్నారు.అనంతరం తాసిల్దార్ కార్యాలయంతో పాటు మండల పరిషత్ కార్యాలయానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగులందరూ ఖాజాబీని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ లక్ష్మీ ్మకాంత్, ఆర్ఐ తిరుపతయ్య,పలువురు తాసిల్దార్, మండల పరిషత్ కార్యాలయం చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలు ఏర్పాటుకు 50వేల రూపాయల చెక్కు అందజేత

**ఖిల్లాగణపురం, మే31, ప్రభాతవార్త;** ఇటీవల మండలంలో జరుగుతున్న చోరీలను అరికట్టడానికి సీసీ కెమెరాలు ఏర్పాటు కోసం వనపర్తి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మారెడ్డి 50 వేల రూపాయలు చెక్కును శనివారం ఎస్సై సురేష్ గౌడ్ కు అందజేశారు. మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో దాతల సహకారంతో సీసీ కెమెరాలు పోలీసు సిబ్బంది ఏర్పాటు చేస్తున్నారు. దీంట్లో భాగంగా గురువారం లక్ష్మారెడ్డితో పాటు మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాళ్ల కృష్ణయ్య పదివేల రూపాయలు అందజేసినట్లు ఎస్సై తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించి



సీసీ కెమెరాలు ఏర్పాటుకు 50 వేల రూపాయల చెక్కును అందజేస్తున్న లక్ష్మారెడ్డి

నందుకు దాతలను ఆయన అభినందించారు.

## ప్రజల రక్షణే మా లక్ష్యం : డిఎస్పి వెంకటేశ్వర్లు



కార్డెన్ సర్చ్ నిర్వహిస్తున్న పోలీసు అధికారులు

**మహబూబ్‌నగర్, మే 31, ప్రభాతవార్త :** ప్రజల రక్షణ, శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసు శాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోంది. క్రిమినల్ మూకలు, చోరీలకు పాల్పడే గుంపులపై నిరంతరంగా నిఘా కొనసాగుతోందని డీఎస్పీ వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లా ఎస్పీ డి. జానకి ఆదేశాల మేరకు, కమ్యూనిటీ కనెక్టింగ్ కార్యక్రమాల్లో భాగంగా శనివారం మహబూబ్‌నగర్ రూరల్ పరిధిలో కేటీఆర్ డబుల్ బెడ్‌రూమ్ కాలనీ వద్ద కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. దాదాపు 450 ఇళ్లను పోలీసులు తనిఖీ చేశారు. తనిఖీల్లో సరైన ఆధారాలు లేని 23 ద్విచక్ర వాహనాలు, 3ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. ప్రజలు పోలీసులతో కలిసి సహకరించి భద్రతా వాతావరణం ఏర్పడేలా చేయాలి"అని అన్నారు. కార్యక్రమంలో గాంధీనాయక్, సిఐపి మహబూబ్ నగర్ రూరల్, 1 టౌన్ ఇన్‌స్పెక్టర్ అప్పయ్య, విజయ్ కుమార్, ఎస్సై రూరల్, హన్వాడ, కోయిల్ కొండ ఎస్ఐలు, పీఎస్ఐలు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్టీఐ దరఖాస్తులు నిర్లక్ష్యం చేస్తే సహించం

◆ ఆర్టీఐ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్



మాట్లాడుతున్న ఆర్టిఐ ఫోరం అధ్యక్షుడు గణేష్

**మహబూబ్‌నగర్, మే 31, ప్రభాతవార్త:** సామాన్యులకి బ్రహ్మాస్త్రంగా పని చేస్తున్న సమాచార హక్కు చట్టం ప్రకారం చేసుకున్న దరఖాస్తులను నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని ఆర్టీఐ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్ అన్నారు. శనివారం నాడు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఆర్టీఐ ఫోరం జిల్లా అధ్యక్షులు మంగరాయి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ అందరికీ నియామక పత్రాలు అందజేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్‌ను జిల్లా అధ్యక్షులు కమిటీ సభ్యులు శాలువాలతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాచారం కోసం ఇచ్చిన దరఖాస్తుల విషయంలో నిర్లక్ష్యం చేసి, కాలయాపన చేస్తే సహించేది లేదని, ఆ అధికారులపై చర్యలు తీసుకునే వరకు పోరాడుతామని, రాష్ట్ర కమిషన్ స్థాయిలో కాకున్నా కోర్టు వరకు వెళ్లి పోరాడుతూ చట్టం ప్రకారం చర్యలు తీసుకునే వరకు ఊరుకునేది లేదని ధ్వజమెత్తారు. చాలా కార్యాలయాలలో అడిగిన సమాచారంను అధికారులు కావాలని నిర్లక్ష్య ధోరణితో, కాలయాపన చేస్తూ, కొన్ని చోట్ల తప్పుడు సమాచారం, మరికొన్ని చోట్ల అసంపూర్తిగా సమాచారం ఇస్తూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ చట్టం ప్రకారం సెక్షన్లను అనుసరించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధ్యక్షులు గుజ్జుల రవి కుమార్, నారాయణపేట జిల్లా అధ్యక్షులు నరేష్, మహబూబ్ నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పడమటి బీంరెడ్డి, ఉపాధ్యక్షులు పొల శేఖర్, కోశాధికారి శ్రీనివాస్, మహబూబ్ నగర్ డివిజన్ అధ్యక్షులు బండి మల్లేష్, మండల రూరల్ అధ్యక్షులు ప్రసాద్, మహ్మద్ బాద్ మండల అధ్యక్షులు ముకుందా, అడ్డాకుల మండల అధ్యక్షులు చంద్రశేఖర్, కౌకుంట్ల మండల అధ్యక్షులు సంతోష్, మూసాపేట్ మండల అధ్యక్షులు గణేష్, ప్రధాన కార్యదర్శి మామిల్ల శ్రీనివాస్, కోశాధికారి నాగవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు దశాబ్దాల పాటు విద్యార్థులు, ఉద్యోగుల పోరాటం వల్లనే తెలంగాణ ఏర్పడింది

◆ సినియర్ సిటిజన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు మోహన్ రావు

**గద్వాల, మే31, ప్రభాతవార్త:** నాలుగు దశా బ్దాలుగా విద్యార్థులు, ఉద్యోగులు పోరాటం చేయడం వల్లనే 29 వ రాష్ట్రంగా తెలంగాణ ఏర్పాటు అయిందని సినియర్ సిటిజన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు మోహన్‌రావు అన్నారు. ప్రజలు ఎన్నో పోరాటాల తర్వాత తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నారు అన్నారు. స్వరాష్ట్ర సాధనకోసం 1969 నుండి పోరాటాన్ని ప్రారంభిస్తే 2014లో ఆ కల నెరవేరిందన్నారు. నాలుగు దశాబ్దాలకుపైగా పోరాట ఫలితమే ఇప్పుడున్న తెలంగాణ రాష్ట్రం అన్నారు. తెలంగాణ సాధనకోసం ఎన్నో ఉద్యమాలు జరిగాయని, ఈ పోరాటంలో ఎందరో ప్రాణత్యాగాలు చేసారన్నారు. 1969 తెలంగాణ ఉద్యమంలో జోగులాంబ గద్వాల్ జిల్లా ప్రజలు పోరాటం లో ముందు నడిచారన్నారు. నాటి తెలంగాణ ఉద్యమంకారుల పోరాటం, అమరవీరుల ప్రాణ త్యాగాల ఫలితం, భారత దేశంలో 29వ తెలంగాణ రాష్ట్రముగా ఆవిర్భవించిందన్నారు. జూన్ 2025 సోమవారం తెలంగాణ రాష్ట్రము 11 సంవత్సరాలు పూర్తి చేసుకొని 12 వ సంవత్సరం లో కి అడుగు పెడుతుందన్నారు. కావున జూన్ 2 ఉదయం ఎనమిది గంటలల నుంచి స్మృతివనం లో, తొమ్మిది గంటలకు కొట్టం వేణుగోపాల్ పార్క్ రథశాల గద్వాల్ లోని అమరవీరులు కొట్టం వేణు గోపాల్, పాశం సర్వరెడ్డి విగ్రహాలకు నివాళి అర్పించనున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవంలో గద్వాల ప్రజలు, ప్రజా సంఘాలు, అన్ని పార్టీల నాయకులు విశేషంగ పాలుగొని జయప్రదం చేయగలరని 1969 తెలంగాణ ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు, సీనియర్ సిటిజెన్ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు కే.మోహన్‌రావు కోరారు.

## అధ్యాపకునిపై చర్యలు తీసుకుంటాం..

పరీక్షల నియంత్రణ అధికారి డా. కె.ప్రవీణ



పరీక్షల నియంత్రణ అధికారి డా.కె. ప్రవీణ (ఫైల్)

**వనపర్తి ప్రతినిధి, మే31 ప్రభాతవార్త:** పాలమూరు యూనివర్సిటీ పరిధిలో ఆన్లైన్ మూల్యాం కాలను సజావుగా కొనసాగుతుండగా శుక్రవారం ఓ ప్రబుద్ధుడు చేసిన ఘనకార్యానికి తీవ్ర పరిణామం చోటుచేసుకుంది. వనపర్తి జిల్లా కేంద్రంలోని డబ్ల్యూసిసిఎం డిగ్రీ కళాశాలలో తెలుగు అధ్యాపకునిగా విధులు నిర్వహిస్తున్న అధ్యాపకుడు ఆన్‌లైన్ మూల్యాంకనంలో నిబంధనలను ఉల్లంఘిం చినట్లు ఆమె తెలిపారు. ఒక విద్యార్థినిని పాస్ చేయమంటూ రాసిన మెసేజ్‌ను ఫోటో తీసి మీడియాకు పంపినట్లు సమాచారం. ఈ ఘటనపై పరీక్షలనియంత్రణ అధికారి ప్రవీణసీరియస్ అయ్యారు. పాలమూరు యూనివర్సిటీ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన అధ్యాపకుని ప్రస్తుతం బ్లాక్ లిస్టులో పెట్టామని తెలిపారు. త్రిసభ్య కమిటీకి విచారణ కోసం ఆదేశించామని నివేదిక ఆధారంగా అధ్యాపకునిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిబద్ధతకు భంగం కలిగించే వారి పట్ల ఉపేక్షించేది లేదని ఆమె స్పష్టం చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా నిఘాపెడతామని పేర్కొన్నారు. ఆన్‌లైన్ మూల్యాంకనంలో నిబంధన ఉల్లంఘిస్తే ఎంతటి వారనైనా

## అక్రమంగా తరలిస్తున్న పశువులు పట్టివేత

**వెల్దండ, మే31 ప్రభాతవార్త:** అక్రమంగా కంటైనర్‌లో తరలిస్తున్న పశువులను పోలీసులు పట్టుకొని గోశాలకు తరలించిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. వివరాలకు వెళితే మండలంలోని హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై గల కొట్ర జంక్షన్ వద్ద బక్రీద్ పండుగ సందర్భంగా పోలీసులు ప్రత్యేకమైన చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేశారు. తనిఖీలలో భాగంగా శనివారం ఉదయం హైదరాబాదుకు ప్రత్యేకమైన కంటైనర్ వాహనాన్ని పోలీసులు పరిశీలించగా అందులో 32 ఆవులు, 36 ఎద్దులు ఉన్నట్లు గుర్తించి అక్రమంగా తరలిస్తున్న హైదరాబాద్‌కు చెందిన హుస్సేన్, కృష్ణ, సల్మాన్, తాలిఫ్‌లపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఏఎస్ఐ తెలిపారు. పట్టుకున్న పశువులను కర్రెవానిపల్లి గురునానక్ గోశాలకు తరలించినట్లు ఇట్టి పశువులను అక్రమంగా ఒరిస్సా బార్డర్ నుండి తీసుకొస్తున్నారని పోలీసులు వివరించారు ఏఎస్ఐ శ్రీనివాసులు ఫిర్యాదు మేరకు కేసు నమోదైనదని పోలీసులు తెలిపారు. ఇట్టి పశువులను పశువైద్యాధికారి శ్యాంసుందర్ పరిశీలించారు.



గోశాలలో నిల్వ ఉన్న పశువులు

# విద్యార్థులు కళలలో ప్రావీణ్యం సాధించాలి

◆ జానపద, శాస్త్రీయ నృత్యాల్లో విద్యార్థులు రాణించాలి

◆ నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే31 ప్రభాతవార్త:** కొల్లాపూర్ పట్టణంలోని మినీ స్టేడియంలోని ఇండోర్ స్టేడియాన్ని జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు, వేసవి శిక్షణ శిబిరాలు విద్యార్థులకు చదువుతోపాటు కళల పట్ల అవగాహన పెంచుకునేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని నాగర్‌కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. శనివారం కొల్లాపూర్ పట్టణంలోని మినీ స్టేడియంలో రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత సాంస్కృతిక కళా శిక్షణ తరగతులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సందర్శించారు. మే18న ప్రారంభమైన కళాశిక్షణా తరగతుల్లో వివిధ కాలేజ్ విద్యార్థులు ప్రావీణ్యం పొందిన పేరిణి, బోనాల కోలాటం, కర్ణాటక సంగీతం, పెయింటింగ్, ఫోక్ డాన్స్ ప్రదర్శనలను కలెక్టర్ బాదావత్ సంతోష్ తిలకించారు. హైదరాబాద్ రవీంద్ర భారతి భాషా సంస్కృతిక శాఖ నుంచి వచ్చి శిక్షణ ఇస్తున్న ట్రైనర్స్‌ను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు వివిధ కళల్లో ప్రావీణ్యం పొందినప్పుడే జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవడంతోపాటు మంచి కీర్తి ప్రతిష్టలు తమ తల్లి దండ్రులకు, ఉపాధ్యాయులకు ప్రాంతానికి తీసుకొచ్చిన వారవుతారని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. కొల్లాపూర్ నియోజకవర్గానికి సంబంధించిన దాదాపుగా ప్రతిరోజు 300 మంది విద్యార్థులు ప్రతిరోజు ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు సాయంత్రం 3 గంటల నుండి 6 గంటల వరకు వివిధ కళల్లో ప్రావీణ్యం పొందడం వేసవి సెలవులను వృధా చేయకుండా ఇష్టమైన కళల్లో ప్రావీణ్యం పొందడంతో పాటు జీవితంలో మనో ధైర్యాన్ని సంపాదించుకునేందుకు ఇలాంటి సాంస్కృతిక కళా శిక్షణ తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయని కలెక్టర్ తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల వ్యక్తిగత మరియు వృత్తి పరమైన జీవితాలలో విజయానికి అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో సహాయపడతారని, భారతీయ విశిష్ట సంస్కృతి సంప్రదాయాలను కొనసాగిస్తూ జానపద, శాస్త్రీయ నృత్యాలలో విద్యార్థులు రాణించాలని కలెక్టర్ కోరారు. ఇంత మంచి కార్యక్రమాన్ని రత్నగిరి ఫౌండేషన్ ద్వారా చేపట్టడం చాలా సంతోషమని రత్నగిరి ఫౌండేషన్ నిర్వాహకులను కలెక్టర్ ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. కొల్లాపూర్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ అధ్యక్షుడు అల్వాల్ అర్జున్‌గౌడ్, ఇండోర్ స్టేడియం యందు వాటర్‌లీకేజీ, గోడలకురూటు లీకేజీలను మరమ్మతులను చేయించుటకు కలెక్టర్‌కి విజ్ఞప్తి చేశారు. వీటికి కలెక్టర్ తక్షణమే అధికారులకు ఆదేశాలుఇస్తామన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ పి. అమరేందర్, జిల్లా యువజనమరియుక్రీడల శాఖ అధికారి సీతారాంనాయక్, కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్, కొల్లాపూర్ తాహసిల్దార్, రత్నగిరి ఫౌండేషన్ కో కన్వీనర్ ధర్మ తేజ తదితరులు ఉన్నారు.



విద్యార్థుల శిక్షణ తరగతులను పరిశీలిస్తున్న కలెక్టర్

## సిమెంట్ మరియు మట్టి ఇటుకల తయారీ యూనిట్లు..

-తక్కువ పెట్టుబడితో నిలకడైన ఆదాయం

-నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 31 ప్రభాతవార్త:** కొల్లాపూర్ పట్టణ సమీపంలోని సిమెంటు మరియు మట్టి ఇటుకల తయారీ యూనిట్లను నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ శనివారం సందర్శించి ఇటుకల యూనిట్ల ద్వారా వస్తున్న ఆదాయంపై ఆరా తీశారు. కొల్లాపూర్‌కు చెందిన గోపాల్ సిమెంట్ ఇటుకల తయారీ కేంద్రాన్ని, కురుమయ్య తయారు చేస్తున్న మట్టి ఇటుకల తయారీ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి అక్కడ చేపడుతున్న ఇటుకల ప్రక్రియలను పరిశీలించారు. ఈ సందర్భంగా యజమానులతో కలెక్టర్ మాట్లాడుతూ..ఇటుకల తయారీ భవన నిర్మాణానికి మూల సదుపాయం కలిగిం చడమే కాకుండా, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను కూడా పెంచుతుందని జిల్లాకలెక్టర్ తెలిపారు. ఈ యూనిట్లు స్థాపన ద్వారా ప్రజలకు స్వయం ఉపాధి కల్పించబడుతుదని, తక్కువ పెట్టుబడి పెట్టి ప్రారంభించదగిన వ్యాపారాల్లో ఇది ఒకటి, సుస్థిరంగా నడిపితే ఆదాయ మార్గంగా మారడంతో పాటు సామాజికంగా కూడాఉపయోగపడుతుదని, ఈ తరహా యూనిట్ల ఏర్పాటుకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల నుండి అనేక విధాలుగా ప్రోత్సాహం లభిస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వాల ప్రోత్సాహంతో రుణ సౌకర్యాలు, సబ్సిడీలు లభిస్తున్నాయని, ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని, యువత పారిశ్రామిక రంగంలోకి అడుగుపెడితే, ప్రాంతీయ అభివృద్ధికి తోడ్పాటు అందించినట్లు అవుతుందన్నారు. కలెక్టర్ తన పరిశీలనలో ఇటుకల నాణ్యత, తయారీలో ఉపయోగించే పద్ధతులు, మరియురోజుకు తయారు చేసే ఇటుకలు పనిచేస్తున్న కార్మికులు, ఖర్చు వస్తున్న లాభాలపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పరిశ్రమలు ఎంతమందికి ఉపాధి ఇస్తున్నారని నెలలు ఎన్ని ఇటుకలు తయారు చేస్తారు అని కలెక్టర్ ఆరా తీశారు. ఇటుకల తయారీలో లాభదాయకంగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్‌కు యజమానులు వివరించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ పి అమరేందర్, కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్, కొల్లాపూర్ తాహసిల్దార్ తదితరులు ఉన్నారు.



ఇటుక తయారీ విధానాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవానికి ఏర్పాట్లు పూర్తి

◆ ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి

◆ నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 31 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి హాజరుకానున్నట్లు శనివారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ జూన్ 2న పరేడ్ గ్రౌండ్‌లో అవతరణ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి, నాగర్ కర్నూల్ పట్టణంలోని పోలీస్ పెరేడ్ మైదానంలో తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారు. జిల్లాలో అమలు చేస్తున్న వివిధ శాఖల పరిధిలోని ప్రభుత్వ సంక్షేమ పథకాల అభివృద్ధి పనుల వివరాలను వివరిస్తూ ముఖ్యఅతిథి ప్రసంగించనున్నట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ పెరేడ్ మైదానంలో నిర్వహించే 11వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా విజయవంతంగా నిర్వహించేందుకు పలు శాఖల అధికారులకు బాధ్యతలు అప్పగించామని సీపీవో స్పీచ్‌కు సంబంధించిన వాటిని చూడాలన్నారు. డీఈవో ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు, మైక్ ఇతర సదుపాయాలు డీపీఆర్వో నిర్వహించాలన్నారు. డీఎంహెచ్‌వో వైద్య సదుపాయాలు కల్పించాలన్నారు. అగ్నిమాపక, ఇతర సేవలను అందు బాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు.

# రైతులపై జరుగుతున్న దోపిడీని అరికట్టాలి

నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్



జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట మోకాళ్ళపై నిరసన తెలుపుతున్న రైతులు, అదనపు కలెక్టర్‌కి వినతి పత్రం ఇస్తున్న రంజిత్

**గద్వాల, మే 31, ప్రభాత వార్త:** నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట మోకాళ్ళపై రైతులు నిరసన చేపట్టారు. విత్తన పత్తి రైతులకు న్యాయం చేయాలని ఎన్ హెచ్పి ఎస్ జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ ఆయన డిమాండ్ చేశారు. జిల్లాలో సీడ్ పత్తి రైతులపై జరుగుతున్న దోపిడీని అరికట్టాలని విత్తన పత్తి ప్యాకెట్ పై రేట్లు పెంచి ఫెయిల్ అయిన విత్తనాలను రీ శాంపిల్ పెట్టాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్నారు. తమకు న్యాయం చేయాలంటూ రైతులు పెద్ద ఎత్తున రోడ్డుపై బైఠాయించి మోకాల నిరసన చేపట్టగా, జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు కొంత ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. పలుడిమాండ్లతో నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించి జిల్లాలో జరుగుతున్న మోసాలపై చర్యలు తీసుకొని రైతులకు న్యాయం జరిగే విధంగా కృషి చేయాలని అడిషనల్ కలెక్టర్‌ను కోరారు. ఈ సందర్భంగా గొంగళ్ళ రంజిత్‌కుమార్ మాట్లాడుతూజిల్లాలో అత్యధికంగా సాగు చేస్తున్న సీడ్ పత్తి రైతులు సీడ్ కంపెనీలు, ఆర్గనైజర్ల ద్వారా అనేక రకాలుగా మోసపోతున్నారని, విత్తన పత్తి ప్యాకెట్ పై రేట్లు పెంచకుండా రైతులను నిండా ముంచుతున్నారని, ఆర్గనైజర్ల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. కంపెనీలు ఇచ్చే వాస్తవ ప్రయోజనాలనురైతులకు అందించకుండా మధ్య వర్తులుగా ఉన్న ఆర్గనైజర్లు దోపిడీ చేయడమే కాక, రైతులకు అడ్వాన్సు పరంగా ఇచ్చే పెట్టుబడిని బాకీల ప్రకారం లెక్క కట్టి వడ్డీలు వసూలు చేయడంతో పాటు రైతుల భూములను బల వంతంగా స్వాధీనం చేసుకుంటున్నారని తెలిపారు. విత్తన పత్తి ప్యాకెట్ పై రేట్లు పెంచడంలో, కంపెనీ, ఆర్గనైజర్ల ద్వారా జిల్లా కలెక్టర్ సమావేశం ఏర్పాటు చేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు. సకాలంలో రైతులకుమార్కెట్ రేట్లు అందజేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికి ఇంకా న్యాయం జరకకపోతే త్వరలో న్యాయస్థానాన్ని ఆశ్రయించి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. జిల్లాలో జరుగుతున్న ఆర్గనైజర్ల దోపిడీని అరికట్టే విధంగా కలెక్టర్‌చొరవ తీసుకొని రైతులకు న్యాయం చేయాలని కోరగా దానికి సానుకూలంగా స్పందించి, సమావేశం ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లాకన్వీనర్‌బుచ్చిబాబు, జిల్లా నాయకులురంగస్వామి, వెంకట్రాములు, జమ్మన్న, గద్వాల, గట్టు, ధరూర్, మల్దకల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, బలరాం నాయుడు, నెట్టెంపాడు గోవిందు, విష్ణు, అలంపూరు నియోజకవర్గ కన్వీనర్ నాగేష్ యాదవ్, వీరేష్, వీరితో పాటు ఆయా మండలాల ఉపాధ్యక్షులునజుముల్లా, ప్రేమ్‌రాజ్, దయాకర్, ఆంజనేయులు మునెప్ప, మండల కార్యదర్శులు కృష్ణ, రాము, నాయకులుచిన్న రాముడు, ఆశన్న జమ్మన్న, కార్తీక్ నాగరాజు మరియు ఆయా గ్రామాల రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరి : జిల్లా కలెక్టర్

**బిజినేపల్లి, మే 31 ప్రభాతవార్త:** విధుల్లో చేరిన నాటి నుంచి అహర్నిశలు కృషి చేసే ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరని కలెక్టర్ బదా వత్ సంతోష్ పేర్కొన్నారు. తహసిల్దార్ జనుంపల్లి శ్రీరాములు పదవీ విరమణ సందర్భంగా తోటి సిబ్బంది ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో శనివారం కలెక్టర్ మాట్లాడారు. కలెక్టర్ బదావత్ సంతోష్ మాట్లాడుతూ తనకు కేటాయించిన విధుల పట్ల నిబద్ధతో పనిచేశా రని సిబ్బందితో స్నేహభావంగా ఉంటూ క్రమ శిక్షణతో విధులు నిర్వహించేలా పర్యవేక్షించారన్నారు. విధి నిర్వహణలో చేసిన మంచి పనులు చిరస్థాయిగా ఉంటాయని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ పొందేది ఉద్యోగానికి మాత్రమే సేవకు కాదన్నారు. జీవితాంతం పేదలకు సెవలందించాలన్నారు. అనంతరం ఉద్యోగులు, ఆయా పార్టీల నాయకులు, రైతులు తాసిల్దార్ విధులను ప్రశంసిస్తూ మాట్లాడారు. జిల్లా కలెక్టర్ తాసిల్దార్ శ్రీరాములు దంపతులను సన్మానించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అమరేందర్ డీఈవో ఉమాదేవి ఆర్డీవో సురేష్ ఎంపీడీవో కథలప్ప డిప్యూటీ తాసిల్దార్ రవికుమార్ ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మరెవ్వరికీ ఇలాంటి పరిస్థితి రావోద్దు..!

సోషల్ మీడియాలో బాధితుడి ఆవేదన



ఆవేదన వ్యక్తం చేస్తున్న బాధితుడు

**మానవపాడు, మే 31 ప్రభాతవార్త :** ఇటీవలే కురిసిన వర్షాలకు వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలో అనేక గ్రామాలలో పారిశుద్ధం లోపించింది. మురికి గుంతలలో ఎక్కువ రోజులుగా వర్షపు నీరు నిల్వలు ఉండడంతో వాటిపై దోమలు వ్యాప్తి పెరిగింది. ఆ దోమలు కుట్టడం ద్వారా మా నాన్న తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. దోమకాటు వల్ల ఆయన డెంగ్యూ వ్యాధి సోకి ఈనెల 29న కర్నూలు పట్టణంలో హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మరణించాడు. దీంతో మా ఇంటి పెద్ద దిక్కు కోల్పోయామని తన తల్లి తీవ్ర ఆవేదన గురైందని ఇలాంటి పరిస్థితి ఇంకెవరికి రాకూడదని ఓ బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వ ఉన్నత అధికారులు ఇటువంటి మరణాలు పురావృతం కాకుండా ఈ మురికి పారిశుద్ధంపైన దృష్టి సారించి దోమల నివారణను అరికట్టాలని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ విషయమై జిల్లా కలెక్టర్, వడ్డేపల్లి మున్సిపాలిటీ కమిషనర్ స్థానిక తహసిల్దార్‌కి సోషల్ మీడియా వేదికగా బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ వీడియో శనివారం వైరల్ అయింది. జిల్లా ఉన్నత అధికారులారా దోమల నివారణను అరికట్టేందుకు వెంటనే చర్యలు తీసు కొని సామాన్య ప్రజల ఆరోగ్యాలను కాపాల్సి న బాధ్యత ప్రభుత్వంపై ఉందని గుర్తు చేశాడు.

## దివ్యాంగులు, వయో వృద్ధులకు శిబిరం

◆ అలిన్కో ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పరికరాలు అందజేత

◆ సద్వినియోగం చేసుకోవాలి

◆ మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి వెల్లడి

**మహబూబ్‌నగర్, మే31 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ ఎంపీ డికె అరుణ సహకారంతో మహిళా శిశు దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ మహబూబ్‌నగర్ జిల్లా, అలింకో ఆర్గనైజేషన్ హైదరాబాద్ దివ్యాంగులు వయో వృద్ధులకు చలన సహాయ పరికరములు/అవయవ పరికరములు సరఫరా చేయుటకు గుర్తింపు శిబిరములు ఏర్పాటు చేయనున్నారు. ఈ శిబిరంలో శారీరక వికలాంగులకు బ్యాటరీ ట్రై సైకిల్స్, చంక కర్రలు, వీల్ చైర్లు, బధిరులకు, వినికిడి యంత్రాలు, అంధులకు చేతి కర్రలు, బుద్ధి మ్యాంద్యులకు టిఎల్‌ఎమ్ కిట్స్ అందజేయుటకు గుర్తింపు శిబిరం నిర్వహించబడును. ఈ శిబిరం ఉదయం 9 గం.ల నుండి సాయంత్రం 5 గం.ల వరకు క్రింద తెలియబరిచిన తేదీలలో జరుగును.

శిబిరము నిర్వహించు స్థలం 3.6.2025 ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, మహబూబ్‌నగర్ 4.6.2025ఎంపీడీవో కార్యాల యం, జడ్చర్ల 5.6.2025 ఎంపీడీవో కార్యాలయం, దేవరకద్ర దివ్యాంగులు వయోవృద్ధులు దగ్గర మండలాల వారు హాజరు కాగలరు. దివ్యాంగులు శిబిరానికి వచ్చేవారు ఖచ్చితంగాఆధార్ కార్డు, యూడిఐడి (యుడిఐడి) కార్డ్, రేషన్ కార్డ్, సదరం సర్టిఫికెట్లు 40 పైబడి ఉండాలి, ఆదాయ సర్టిఫికేటు సంవత్సరమునకు 2,70,000 మించకుండా ఉండాలి, వయో వృద్ధులకు సంవత్సర ఆదాయం 1,80,000లకు మించరాదు, ఆధార కార్డ్ లేదా ఓటర్ ఐడి ఖచ్చితంగా తీసుకు రాగలరు. గత సంవత్సరము అక్టోబర్ 2024లో జరిగిన ఆలింకొ క్యాంప్‌కు హాజరైన వారు ఈ శిబిరానికి అనర్హులు. అర్హులైన దివ్యాంగులు వయో వృద్ధులుఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా జిల్లా సంక్షేమ అధికారి యస్. జరీనా బేగం ఒక ప్రకటనలో తెలియజేశారు.

## నూజివీడు సీడ్స్‌పై రైతులకు అవగాహన



నూజివీడు సీడ్స్‌పై రైతులకు అవగాహన కల్పిస్తున్న రీజినల్ మేనేజర్

**వనపర్తి క్రైమ్, మే 31 ప్రభాతవార్త:** ప్రతి ఒక్క రైతుకు మేలు జరిగే సీడ్స్ ఉన్నాయా అంటే అవి నూజివీడు సీడ్స్‌నని నూజివీడు సీడ్స్ ఏ పంటలో అయినా రారాజే అని రీజనల్ మేనేజర్ రాములు తెలిపారు. వనపర్తి మండలంలోని చినుగుంటపల్లి గ్రామంలో రైతుల కోసం సుబ్బిజ్ కిసాన్ మీటింగ్ శనివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొని నూజివీడు సీడ్స్ ప్రాముఖ్యత గురించి అందరు తెలుసుకునే అవగాహన కలిగి ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో అనువైన రకాల ఓంకార్ సంధ్య, అన్నపూర్ణ దొడ్డురకం, సింధు పుష్కల్ వాటి యొక్క లాభాల గురించి వివరించడం జరిగింది. మొక్కజొన్నలో తెగుళ్లను తట్టుకొని అధిక దిగుబడి ఇచ్చే రకాలైన క్యాప్సిల్స్ బ్రాండ్ వేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నూజివీడు సీడ్స్ ఏరియా మేనేజర్ కర్ణాకర్, రాము, మాజీ సర్పంచ్ రామకృష్ణ గౌడ్, కోట్ల బాలకృష్ణారెడ్డి, కందూర్ రాములు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ పంపు నిర్మాణానికి భూమిపూజ

**శ్రీరంగాపూర్, మే 31 ప్రభాతవార్త:** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో మండల ప్రజలకు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ నుండి మండలానికి పెట్రోల్ పంపు మంజూరు కావడం జరిగింది. పెట్రోల్ పంపు బివికే ఇన్ఫ్రా సంస్థ బహుజన రమేష్ శనివారం రోజు పెట్రోల్ పంపు నిర్మాణానికి భూమిపూజ నిర్వహించడం జరిగినది. శ్రీరంగాపూర్ మండల ప్రజలకు, వాహనదారులకు పెట్రోల్ పంపు మంజూరు కావడం ఎంతో శుభసూచకమని పిఎసిఎస్ ప్రెసిడెంట్ జగన్నాథం నాయుడు అన్నారు. ఈ కార్యక్రమం బహుజన రమేష్ ఆధ్వర్యంలో వివిధ రాజకీయ నాయకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పృథ్వీరాజ్, మాజీ సర్పంచ్ వినీలరాణి, వాయిధిన్, ఆనంద్ రాజ్, ఆర్.వెంకటస్వామి, ఎం.గంగాధర్, శ్రీనివాసులు, గోవిందు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.